జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 138 విశాఖపట్నం | సోమవారం 1 ఫిబ్రవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00





## అందరికీ పోలియో చుక్కలు వేయించాలి

### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**అమరావతి, జనవరి 31 (ప్రజాపాలన) :** పోలియో రహిత సమాజ స్థాపనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులు అందరికీ పోలియో చుక్కలు వేయించాలని, ఇంతకు ముందు వేయించినా, తిరిగి వేయించవచ్చని గవర్నర్ పేర్కొన్నారు. విజయవాడలోని రాజ్భవన్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని గవర్నర్ బీబీ హరిచందన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు నిరంతరంగా చేపడుతున్న చర్యల ఫలితంగా 2011 నుండి భారత దేశంలో ఒక్క పోలియో బాధిత కేసు కూడా నమోదు కాలేదన్నారు.

తల్లిదండ్రులు ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా ఐదు సంవత్స రాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలో ఐదు సంవత్స రాల కంటే తక్కువ వయస్సు ఉన్న 52.72 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కల వేయాలన్నది లక్ష్యంగా అన్నారు. రాజ్ భవన్ పరిసర ప్రాంతాలలోని చిన్నారులు సమీపంలోని పోలీసు పోలియో చుక్కల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు.

ఈ కార్యక్రమం లో గవర్నర్ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టరు ఇంతియాజ్ అహ్మద్, రాష్ట్ర రోగ నిరోధక అధికారి డాక్టర్ దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుహాసిని తదితర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

#### పల్స్ పోలియో కార్యక్రమంలో సీఎం జగన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని), వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాజ్భవన్లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ భాగమయ్యారు.

## రచయితలకు మోదీ పిలుపు



**న్యూఢిల్లీ, జనవరి 31 (ప్రజాపాలన) :** భారత దేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకోబోతున్న తరుణంలో స్వాతంత్ర్య సమర యోధులకు సంబంధించిన రచనలు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆదివారం 'మన్కీ బాత్' రేడియో కార్యక్రమంలో మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధుల గురించి, వారి పోరాటాల గురించి రాయాలని చెప్పారు. ఇది మన స్వాతంత్ర్య సమర యోధులకు అత్యుత్తమ నివాళి అవుతుందన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవాలను 2021లో జరుపుకోబోతున్న సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులకు నివాళిగా, వారు స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాల గురించి రాయాలని దేశవాసులకు మోదీ పిలుపునిచ్చారు. యువ రచయితలు చొరవ తీసుకోవాలని కోరారు. అన్ని రాష్ట్రాల్లోని అన్ని భాషల యువ రచయితలు, రచయిత్రులకు ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. ఇటువంటి విషయాలపై రచనలు చేసేవారు, భారతీయ వారసత్వం, సంస్కృతుల గురించి లోతైన అధ్యయనం చేసినవారు పెద్ద ఎత్తున ముందుకు వస్తారన్నారు. ఇటువంటి ప్రతిభావంతులకు మనం సంపూర్ణంగా సహాయపడాలన్నారు. భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విజ్ఞానవంతులు, మార్గదర్శకులు తయారవుతారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

## నిరసనకు పెరుగుతున్న రైతులు



**న్యూఢిల్లీ, జనవరి 31 (ప్రజాపాలన) :** వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న నిరసనకు రైతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గణతంత్ర దినోత్సవం రోజు జరిగిన విధ్వంసం అనంతరం కొన్ని రైతు సంఘాలు నిరసన పూర్తిగా విరమిం చుకుంటున్నట్లు ప్రకటించాయి. నిరసన తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు రైతు సంఘాల వేదిక 'కిసాన్ ఏక్తా మోర్చా' కూడా ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన కొద్ది సమయానికే పెద్ద సంఖ్యలో రైతులు ఇంటి ముఖం పట్టారు. అప్పటికే సగానికి పైగా రైతులు ఖాళీ చేశారు. మరికొంత మంది వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేష్ టికాయత్ కన్నీళ్లు పెట్టుకోవడంతో ఒక్కసారిగా సీన్ రివర్స్ అయింది. అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో రైతులు ఘాజీపూర్ సరిహద్దుకు చేరుకోవడం ప్రారంభించారు. ఢిల్లీ విధ్వంసం అనంతరం ఢిల్లీ సరిహద్దులో పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. 27, 28 తేదీల్లో సరిహద్దు వదిలి ఇంటికి వెళ్లిన రైతులు 28 అర్ధరాత్రి నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ చేరిక ఇప్పుడు హర్యానా, యూపీ సరిహద్దుల్లో పెద్ద సంఖ్యలో పెరుగుతోంది. జై జవాన్, జై కిసాన్ అంటూ నిరసన లోకి వస్తున్నారు. అయితే ప్రస్తుతం నిరసనకు వస్తున్న వారిలో యువ రైతులు, యువకులు ఎక్కువ గా ఉన్నారు. టికాయత్ కన్నీళ్లు చూసి హృదయం చలించిందని అందుకే నిరసనకు తిరిగి వచ్చామని కొందరు చెబుతున్నారు. ఢిల్లీలో, హర్యానాలోని 17 జిల్లాల్లో విధించిన ఇంటర్నెట్ నిషేధం ఈ రోజుతో ముగియనుంది. దీంతో సోషల్ మీడియాలో మళ్లీ రైతు సంఘాలు యాక్టివ్ కానున్నాయి. రైతు నిరసన నేటికి 67వ రోజుకు చేరుకుంది. వ్యవసాయ చట్టాలను రద్దు చేసేంత వరకు నిరసన కొనసాగుతూనే ఉంటుందని రైతు సంఘాల నేతలు పునరుద్ఘాటిస్తున్నారు.

## ఏపీలో ముగిసిన పంచాయతీ ఎన్నికల తొలిదశ నామినేషన్లు

**అమరావతి, జనవరి 31 (ప్రజాపాలన) :** ఏపీలో పంచాయతీ ఎన్నికల తొలిదశ నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. అఖరిరోజు అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల నామినేషన్ల పరిశీలిస్తారు. ఫిబ్రవరి 3న నామినేషన్ల అభ్యంతరాలపై తుది నిర్ణయం తీసుకుంటారు. ఫిబ్రవరి 4న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఫిబ్రవరి 9న ఉదయం 6:30 నుంచి మధ్యాహ్నం 3:30 వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 9న సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కిస్తారు. అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. తొలివిడత ఎన్నికలు జరిగే 168 మండలాల్లో ప్రత్యేక నిఘా పెట్టారు.

## రాహుల్ని వెంటనే అధ్యక్షుడిని చేయండి: ఢిల్లీ కాంగ్రెస్ తీర్మానం



**న్యూఢిల్లీ, జనవరి 31 (ప్రజాపాలన) :** రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీకి వెంటనే జాతీయ అధ్యక్షుడిని చేయాలని ఢిల్లీ కాంగ్రెస్ కమిటీ ఆదివారం తీర్మానం చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలను సోనియాగాంధీ నిర్వహిస్తున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేశారు. వాస్తవానికి అధ్యక్ష పదవిపై రాహుల్ సముఖంగా లేరని పార్టీలోని కొంద రు చెప్తున్నారు. అయితే మరోపక్క రాహుల్ గాంధీనే మళ్లీ పార్టీ అధ్య క్షుడిగా ఎన్నుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తీర్మానం చేసిన అనంతరం ఢిల్లీ పీసీసీ చీఫ్ అనిల్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ "కాంగ్రెస్ కార్యకర్తలకు స్ఫూర్తి రగిలించడం రాహుల్కి మాత్రమే సాధ్యం. జీఎస్టీ మొదలు కొని వ్యవసాయ చట్టాల వరకు ఆయన చెప్పిన జోస్యాలన్నీ నిజమయ్యాయి. ఆయన నాయకత్వాన్ని నిరూపించుకున్నారు. అందుకే కాంగ్రెస్ అధ్య క్షుడిగా రాహుల్ని ఎన్నుకోవాలని మేము తీర్మానం చేశాం" అని అన్నారు. ఏఐసీసీ శాశ్వత అధ్యక్ష పదవిపై కొద్ది రోజు ల క్రితం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించారని జూన్ తర్వాత అధ్యక్ష ఎన్నిక జరగనుందని లీకులు వచ్చాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా ఆ ప్రభావం అధ్యక్ష ఎన్నికపై పడకూడదని కాంగ్రెస్ భావిస్తున్నట్లు కొందరు రాజకీయ విమర్శకులు చెబుతు న్నారు. ఇదిలా ఉంటే రాహుల్కి మద్దతుగా ఢిల్లీ కాంగ్రెస్ తీర్మానం చేయడంపార్టీలో చర్చనీయాంశమైంది.

## ఎంపీ రామ్మోహన్ నాయుడు సొంతూళ్లో ఉద్రిక్తత.. నిమ్మాడ గ్రామంలో టెన్షన్ టెన్షన్

**శ్రీకాకుళం, జనవరి 31 (ప్రజాపాలన) :** ఏపీలో పంచాయతీ ఎన్నికలు రాజకీయంగా సెగలు పుట్టిస్తున్నాయి. అత్యధిక పంచాయతీలను తమ మద్దతుదారుల ఖాతాలో పడాలని వైసీపీ ప్లాన్ చేస్తోంటే, అటు టీడీపీ కూడా ధీటుగానే ప్రయత్నాలు చేస్తోంది. వీలయినన్ని ఎక్కువ స్థానాలను దక్కించుకుని అధికార పార్టీపై వ్యతిరేకత ఉందని నిరూపించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలోనే పలు గ్రామాల్లో వైసీపీ, టీడీపీ అనుచరుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. తాజాగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మిగతా 2లో..



## దటీజ్ భారత్..! ఏకంగా 60 దేశాలకు కరోనా టీకా సరఫరా...!



**న్యూఢిల్లీ, జనవరి 31 (ప్రజాపాలన) :** ప్రస్తుతం ప్రపంచ దేశాల చూపంతా భారత్పైనే! కరోనా సంక్షోభం నుంచి గట్టెక్కించే టీకాల తయారీ కోసం అనేక దేశాలు భారత్పైనే ఆశలు పెట్టుకున్నాయి. అయితే..ఈ విషయమై వివిధ దేశాల నుంచి భారత్కు అందుతున్న విజ్ఞప్తులను చూస్తే ఎవ్వరికైనా ఆశ్చర్యం కలుగక మానదు. ఇక భారతీయుల మనసులైతే గర్వంతో ఉప్పొంగుతాయి. తాజా గణాంకాల ప్రకారం..కరోనా టీకాలు ఎగుమతి చేసేందుకు మనదేశం ఏకంగా 16 కోట్ల డోసులను సిద్ధం చేస్తోంది. మార్చి నాటికల్లా 60 దేశాలతో పాటూ యూనిసెఫ్కు ఈ టీకాలను అందించేలా గొప్ప లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకుంది. అయితే..ఇందులో దాదాపు 10 లక్షల టీకాలను పొరుగు దేశాలకు ఇచ్చేందుకు భారత్ నిర్ణయించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. ప్రపంచంలోని దాదాపు పావు శాతం జానాభాకు నిలయమైన 60 దేశాలు భారత్కు అధికార, అనధికార మార్గాల్లో60 దేశాలు విజ్ఞప్తులు పంపించాయని విదేశాంగ శాఖ అధికారి ఒకరు తెలిపారు. అయితే.. సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఇప్పటివరకూ 11 దేశాలకు 1.45 కోట్ల టీకా మిగతా 2లో..



# టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు సొంతూళ్లో ఉద్రిక్తత.. నిమ్మాడ గ్రామంలో టెన్షన్ టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

కోటబొమ్మాలి మండలంలో నిమ్మాడ గ్రామంలో ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ గ్రామంలో వైసీపీ జెండాను ఎగురవేయాలని అధికార పార్టీ మద్దతుదారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజారపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు స్వగ్రామం నిమ్మాడ కావడమే తాజా ఘటనలకు ముఖ్య కారణం. టీడీపీలో కీలక నేతలయిన అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడుల స్వగ్రామం టీడీపీకి కంచుకోటగా ఉండేది. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఈ గ్రామాన్ని హస్తగతం చేసుకోవాలని వైసీపీ మద్దతుదారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లే తమకు కలిసొస్తాయని వైసీపీ మద్దతుదారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం నిమ్మాడలో వైసీపీ నామినేషన్ ప్రక్రియ గ్రామంలో ఉద్రిక్తకర పరిస్థితులను క్రియేట్ చేసింది. ఈ గ్రామంలో వైసీపీ అభ్యర్థిగా కింజారపు అప్పన్న ఆదివారం నామినేషన్ వేయాల్సి ఉంది. అయితే ఆయన నామినేషన్ ప్రక్రియను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలతో నామినేషన్ కేంద్రంలోకి అచ్చెన్నాయుడు అన్న హరిప్రసాద్ చొచ్చుకువచ్చారు. నామినేషన్ కేంద్రం నుండి బలవంతంగా టెక్కలి కోఆర్డినేటర్ దువ్వాడ శ్రీను, సర్పంచ్ అభ్యర్థి అప్పన్నను హరిప్రసాద్, ఆయన అనుచరలు కలిసి గెంటేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. అప్పన్నతోపాటు పలువురు పోలీసులకు కూడా ఈ ఘర్షణలో గాయాలయ్యాయి. దువ్వాడ శీను కారుపై టీడీపీ నేతలు దాడికి యత్నించారు. ఆయన తప్పించుకుని ఎస్పీకి ఫిర్యాదు చేశారు.ఇదే విషయమై టీడీపీ అధినేత చంద్రబాబు కూడా స్పందించారు. 'నిమ్మాడ గ్రామం టీడీపీకి కంచుకోట. అలాంటి గ్రామంలో గొడవలు సృష్టించి రాజకీయ లబ్ది పొందడానికి ప్రయత్నించడం హేయం. ప్రశాంతమైన వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేలా చూడాలి. నిమ్మాడలో ఉద్రిక్తకర పరిస్థితులను పర్యవేక్షించండి. నిమ్మాడ ఘటనలకు కారణమయిన దువ్వాడ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోండి' అంటూ చంద్రబాబు ఎన్నికల సంఘం అదనపు డీజీకి ఫోన్ చేసి చెప్పారు.

# దటీజ్ భారత్..! ఏకంగా 60 దేశాలకు కరోనా టీకా సరఫరా...!

(మొదటిపేజీ తరువాయి)

డోసులను ఎగుమతి చేసినట్టు తెలుస్తోంది. పొరుగు దేశాలతో పాటూ బ్రెజీల్, మొరొక్కో వంటి సుదూర దేశాలకు కూడా వాణిజ్య ఒప్పందాలకు కింద ఆక్సఫర్డ్ టీకా సరఫరా జరుగుతుం దని తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా 33 మిలియన్ డోసులను ఎగుమతి చేయాలనే లక్ష్యాన్ని విదేశాంగ శాఖ నిర్దేశించుకుంది. 'కరోనా టీకాలను సరఫరా చేయాలంటూ ఇప్పటవరకూ 30 దేశాల భారత్‌ను అధికారికంగా సంప్రదించాయి. మరో 30 దేశాలు మౌఖికంగా కోరాయి. ఇక ఆఫ్ఘానిస్థాన్ వంటి దేశాలకు సహాయపడేందుకు భారత్‌యే స్వయంగా ముందుకు వచ్చింది. ఒక్క ఆఫ్రికాకే 10 మిలియన్ డోసులను పంపిండ్దామనుకుంటున్నాం' అని ప్రభుత్వ ఉన్నాతాధికారి ఒకరు తెలిపారు. ఇటీవల ఐక్యరాజ్య సమితి చీఫ్ భారత్‌ను ఉద్దేశించి చేసిన ప్రకటన చూస్తే.. కరోనా టీకాల విషయంలో భారత్‌పై ప్రపంచం ఎంత ఆశపెట్టుకున్నదీ ఇట్టే అర్థమైపోతుంది. భారత్ అంటే ప్రపంచానికున్న అద్భుతమైన ఆస్తి అని ఆయన అభివర్ణించారు. అందుకుతగ్గట్టుగానే భారత్ ఈ గురుత భాధ్యతను తన భూజానవేసుకుంది. కరోనా సంక్షోభాన్ని అధికమించేందుకు ప్రపంచపు ఫార్మసీ(భారత్)పై మీరు నమ్మకముంచండి..అంటూ విదేశాంగ శాఖ ప్రతినిధి చేసిన ప్రకటనే ఇందుకు నిదర్శనం! నాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ప్రస్తుతం భారత్ ముమ్మర ప్రయత్నాల్లో తలమునకలై ఉంది.

# విశాఖ టీడీపీకి జీవీఎంసీ షాక్..!

### 17 లక్షలు ఆస్తి పన్ను బకాయి చెల్లింపులో జాప్యం

### టీడీపీ కార్యాలయానికి జప్తు నోటీసులు ఇవ్వాలని అధికారులు నిర్ణయం




**విశాఖపట్నం, జనవరి 31 (ప్రజాపాలన) :** విశాఖలోని టీడీపీ కార్యాలయానికి జీవీఎంసీ అధికారులు జప్తు నోటీసులు సిద్ధం చేశారు. నగరంలోని సెవెన్ హిల్స్ సమీపంలో ఉన్న టీడీపీ ప్రధాన కార్యాలయం 2020–21 సంవత్సరానికి 27 లక్షల రూపాయలు ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంది. కానీ కేవలం పది లక్షలు మాత్రమే టీడీపీ కార్యాలయం నిర్వాహకులు చెల్లించగా, 17 లక్షలు బకాయి పడ్డారు. మిగిలిన చెల్లింపులు కోసం అధికారులు నోటీసులు పంపించిన కానీ టీడీపీ కార్యాలయం నుంచి సరైన స్పందన లేకపోవడంతో 17 లక్షల ఆస్తి పన్ను బకాయిలకు గాను జీవీఎంసీ అధికారులు జప్తు నోటీసును సిద్ధం చేశారు. ఈ విషయం తెలిసిన తెలుగు తమ్ముళ్లు.. గతంలో ఎక్కువ మొత్తం ఆస్తిపన్ను నిర్ణయించడంతో సవరించాలని కోరామని.. అందుకే చెల్లింపులో జాప్యం జరిగిందని చెబుతున్నారు.

# స్థానిక ఎన్నికలు: ఊపందుకున్న ఏకగ్రీవాలు



**అమరావతి, జనవరి 31 (ప్రజా పాలన) :** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలు ఊపందుకున్నాయి. అనంతపురం జిల్లా నల్లమాడ మండలం కొండకిందతాండ పంచాయతీ ఏకగ్రీవం అయ్యింది. సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారు పార్వతి భాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండకిందతాండ పంచాయతీకి గిరిజన మహిళ పార్వతి భాయ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవమైంది. కొండకిందతాండలో ఆలయ నిర్మాణానికి పార్వతీభాయ్ ముందుకు రావటంతో గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. 2వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 5లక్షల ప్రోత్సాహకం అందిస్తామని వెల్లడించింది. 2వేల నుంచి 5వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 10లక్షలు, 5వేల నుంచి 10వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 15లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపింది. అలాగే 10వేలకు పైన జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 20లక్షల ప్రోత్సాహకం అందించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కాగా తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ఆదివారం సాయంత్రంతో ముగిసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 168 మండలాల లో గ్రామ పంచాయతీలకు తొలివిడతలో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో 3,249 గ్రామ పంచాయతీలకు, 32,504 వార్డులకి ఎన్నికలు జరగనుండగా సర్పంచ్ పదవులకు 13 వేలకు పైగా నామినేషన్లు.. వార్డు పదవులకి 35 వేలకి పైగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. రేపు ఉదయం 8 గంటల నుంచి అధికారులు నామినేషన్లు పరిశీలించనున్నారు.

# రాజకీయ లబ్ధికి టిడిపి దుశ్చర్యలు : ప్రభుత్వ విప్ కాపు



**అనంతపురం, జనవరి 31 (ప్రజా పాలన) :** రాష్ట్రంలో ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు టిడిపి ప్రజల్లో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని రాయదుర్గం శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రాయదుర్గంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుట్రలు, కుతంత్రాల విషయంలో టిడిపి అధినాయకుడు చంద్రబాబు నంబర్ వన్ స్థానంలో ఉంటే.. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు రెండో స్థానంలో ఉన్నట్లు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకు టిడిపి వ్యక్తులపై దాడులు చేయించి, ఆస్తులు ధ్వంసం చేసి ఆ నిందను వైసిపిపై వేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి కుట్రలకు టిడిపియే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఘటనపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర డిజిపి, అనంతపురం జిల్లా ఎస్పీకి లేఖలు రాయనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడాలని స్థానిక పోలీసులను కోరారు. కాలవ శ్రీనివాసులు అసత్య ఆరోపణలు నమ్మరాదని ప్రజలను కోరారు.

# నిమ్మగడ్డను పక్కనపెడితే సజావుగా ఎన్నికలు : ఎమ్మెల్సీ ఇక్బాల్



**అనంతపురం, జనవరి 31 (ప్రజా పాలన) :** రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరగాలంటే ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌ను పక్కన బెడితే సజావుగా జరుగుతాయని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా హిందూపురం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యవహారశైలిపై మండిపడ్డారు. ఎన్నికల కోసం నిమ్మగడ్డ తెచ్చిన యాప్ ఎవరిదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘానికి కమిషనర్‌గా కాకుండా ఒక రాజకీయ నాయకుడిలా నిమ్మగడ్డ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

**అధికారుల నిర్ణయాన్ని స్వాగతిస్తాం..**

పట్టణ అభివృద్ధిపై మాట్లాడుతూ.. అధికారులు తీసుకున్న నిర్ణయాలకు తాము అన్ని విధాలా సహకరించడంతో పాటు స్వాగతిస్తామని అన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ అధికారులు కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని, ఆ నిర్ణయాలు చట్టపరంగా ఉంటే వాటిని స్వాగతిస్తామని అన్నారు. ప్రధానంగా పట్టణం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ రోడ్ల మాత్రం విస్తరణ జరగలేదన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా రైల్వే రోడ్డు విస్తరించడంలో అప్పటి పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యా రన్నారు. హిందూపురం పక్కన ఉన్న మడకశిర పురపాలక సంఘంగా ఏర్పడిన వెంటనే రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టారని, ఈ విధంగానే కళ్యాణదుర్గం, కదిరి పురపాలక సంఘాల్లో సైతం రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. అయితే ఇప్పటికైనా అధికారులు రైల్వే రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టడం పట్టణ అభివృద్ధికి నాంది పలికే విధంగా ఉందన్నారు. దీనికి ప్రజలు సైతం పూర్తిగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏ రాజకీయ దురుద్దేశం లేకుండా పట్టణ అభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# టిడిపి సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్! బాధితున్ని పరామర్శించిన మాజీ మంత్రి కాలవ



**అనంతపురం, జనవరి 31 (ప్రజా పాలన) :** అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన టిడిని మద్దతుదారుడు, సర్పంచ్ అభ్యర్థి తిమ్మక్క భర్త ఈరన్నను శనివారం కిడ్నాప్ చేసిన ఘటన దుమారం రేపింది. కర్ణాటక ప్రాంతమైన కూడ్లగి సమీపంలో ఉన్న ఇంటి దైవాన్ని దర్శించుకునేందుకు రాయదుర్గం నుండి శనివారం మొలకల్మురుకు బస్సులో బయలుదేరి వెళ్ళాడు. మొలకల్మురులో ఆటో కోసం ఎదురుచూస్తుండగా అకస్మాత్తుగా తన ముందు ఒక కారు వచ్చి ఆగి ముఖానికి మాస్క్‌లు వేసుకున్న ముగ్గురు వ్యక్తులు తనను కారు లోపలికి లాక్కున్నారని బాదితుడు తెలిపాడు. మత్తు మందు ఇచ్చి రాయపురం సమీపంలోని అడవిలోకి తీసుకెళ్ళి చితకబాదారని చెప్పారు. మత్తులో నుంచి మేల్కొన్నాక సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని కత్తులతో బెదిరించారని వాపోయాడు. మద్యం తాగాలని బెదిరించడంతో కొంచెం తాగి కారులో వాంతులు చేసుకున్నానని తెలిపారు. ఆ సమయంలో మల విసర్జన కోసం వెళ్లాలని బతిమలాడి కారు నుండి బయటకు వచ్చి కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకుని ఆదివారం తెల్లవారుజామున బొమ్మక్కపల్లికి చేరుకున్నానని తెలిపారు. బాధితున్ని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మండల కన్వీనర్ హనుమంతు ఇతర నేతలతో కలసి ఆదివారం ఉదయం బొమ్మక్కపల్లికి వెళ్లి పరామర్శించారు. కిడ్నాప్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రశాంతతకు మారుపేరైన రాయదుర్గం ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు లేని విషసంస్కృతిని ప్రవేశపెట్టిందని విమర్శించారు. దౌర్జన్యాల ద్వారా తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని కిడ్నాపులు చేస్తున్నారని మండిపడ్డా రు. ప్రజామద్దతు ఉందని చెప్పే అధికారపార్టీ కిడ్నాప్‌లకు, బెదిరిం పులకు ఎందుకు దిగుతోందని నిలదీశారు. ప్రజలు గమనించాలని కోరారు.

# అంతర్వేది రధానికి ఫిబ్రవరి 13న సంప్రోక్షణ




**కాకినాడ, జనవరి 31 (ప్రజాపాలన) :** అంతర్వేదిలో నూతనంగా నిర్మించిన రధానికి ఫిబ్రవరి 13వ తేదీన సంప్రోక్షణ కార్యక్రమం చేపడతామని ఆలయ అధికారులు వెల్లడించారు. సంప్రోక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ శారదా పీఠాధిపతులను ఆహ్వానించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 11 నుంచి మూడు రోజుల పాటు సంప్రోక్షణ ప్రక్రియ చేపట్టనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా, ఆగమానుసారం చేపట్టాలని స్వామి స్వరూపానందేంద్ర సూచించారు. కాగా, 62 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ రధం గతేడాది సెప్టెంబర్ 6న అగ్ని ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే.

# టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలను కొనియాడిన చంద్రబాబు



**విజయవాడ, జనవరి 31 (ప్రజాపాలన) :** టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని టీడీపీ అధినేత చంద్రబాబు కొనియాడారు. టీడీపీ నాయకులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ దాడులు, దౌర్జన్యాలను సమర్థంగా ఎదుర్కొన్నారని ప్రశంసలు గుప్పించారు. బలవంతపు ఏకగ్రీవాలను చాలా వరకు అడ్డుకోగలిగారని, ఉపసంహరణ గడువు ముగిసే వరకు పట్టుదలగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ మోసాల పట్ల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. నామినేషన్లను అక్రమంగా తిరస్కరిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని, వైసీపీ దాడులు, దౌర్జన్యాల సాక్ష్యాధారాలను.. కలెక్టర్, ఎస్ఈసీ, టీడీపీ కేంద్ర కార్యాలయానికి పంపాలని దిశానిర్దేశం చేశారు. వైసీపీ అడుగడుగునా హింస, విధ్వంసాలకు పాల్పడిందని ఆయన ధ్వజమెత్తారు. రాక్షస పార్టీతో పోరాటం చేస్తున్నామని గుర్తుంచుకోవాలని, వైసీపీ గుండాల నుంచి గ్రామాలను రక్షించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఎన్నికల నిర్వహణపై ఎస్ఈసీకి అశోక్ బాబు ఫిర్యాదు



**అమరావతి, జనవరి 31 (ప్రజాపాలన) :** సమస్యాత్మక పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్ర సిబ్బందితో నిర్వహించాలని ఎస్ఈసీకి టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. గత మార్చిలో జరగాల్సిన ఎన్నికల్లో విపక్షాలను అధికార పార్టీ నేతలు పోటీ చేయనివ్వకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఎస్ఈసీకి ఆయన తెలిపారు. అధికార పార్టీకి పోలీసులు అండగా నిలుస్తున్నందున కేంద్ర, పొరుగు రాష్ట్రాల బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని అశోక్ బాబు కోరారు. పులివెందుల, శ్రీకాళహస్తి, రాయచోటి, తంబాలపల్లి, పుంగనూరులోని ఎంపీటీసీ స్థానాలు అక్రమంగా ఏకగ్రీవమయ్యాయని ఫిర్యాదు చేశారు. ఇదే తరహాలో ఇప్పుడు పోటీ లేదనే నెపంతో పంచాయతీలు ఏకగ్రీవం చేయాలని చూస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ కనుసన్నల్లో పోలీసు యంత్రాంగం పని చేస్తున్నందున సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణ కష్టమని ఎస్ఈసీకి అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ వినతి



**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, వితంతువులు, వార్ విడోస్ అందరూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి ని కలిసి మాజీ సైనికుల మరియు కుటుంబ సభ్యుల సమస్యల గురించి వివరిస్తూ వాటి పరిష్కారాల కొరకు వినతిపత్రాన్ని సమర్పిచటం జరిగినది. ఉపసభాపతి కోన రఘుపతి మాజీ సైనికుల సమస్యలు తెలుసుకొని సానుకూలంగా స్పందించి మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఉపసభాపతి కోన రఘుపతి కి మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలపటం జరిగినది.

## పోలియో నివారణకు ప్రతి డోసు ముఖ్యమే



**గుడ్లవల్లేరు,ప్రజాపాలన :** మండల కేంద్రం గుడ్లవల్లేరు సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న బస్ స్టాఫ్ నందు ఆదివారం ఉదయం పోలియో చుక్కల కార్యక్రమంలో ఒక పాపకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం లో సంభంధిత గుడ్లవల్లేరు సిబ్బంది ఏ ఎన్ ఎమ్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు కర్ణ అమర సైదారావుకి కృతజ్ఞతలు



**నరసరావుపేట. ప్రజాపాలన :** భారతీయ జనతాపార్టీ నరసరావుపేట పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులుగా కామినేని .హనుమంతరావు ని, చల్లా కోటేశ్వరరావు ని నియమించినందుకు జిల్లా అధ్యక్షులు కర్ణ అమర్ సైదారావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు, కొటేశ్వరరావు మాట్లాడుతూ ఆపై నమ్మకంతో ఈ పదవులను ఇచ్చారని పార్టీ విధానాలకు కట్టుబడి జిల్లా అధ్యక్షుడు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని బిజెపి పార్టీ బలోపేతానికి జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అభివృద్ధి చేస్తామని కార్యకర్తలకు అండగా ఉంటామని కేంద్ర ప్రభుత్వం వన్ ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు బిజెపి రాష్ట్ర నాయకుల కు కార్యకర్త ల కు కృతజ్ఞతలు తెలిపారు.

## బైక్ ను ఢీకొన్న కారు -ఒకరికి తీవ్ర గాయాలు



**రొంపిచర్ల .ప్రజాపాలన :** వేగముగా వెళ్ళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు దాటుతున్న బైక్ ను ఢీకొన్న సంఘటన హైవే రోడ్డు పరిధిలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఆదివారం జరిగింది. ఈ సంఘటనలో బైక్ మీద ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఒంగోలు నుండి హైదరాబాద్ వైపుకు కారు వేగంగా వెళ్ళుతుంది. మండలంలో సుబ్బయ్య పాలెం గ్రామానికి చెందిన చేవూరి అంజయ్య బైక్ మీద హైవే రోడ్డు మీదుగా రొంపిచర్లకు వస్తున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలోగల హైవే రోడ్డు దాటుతున్న బైక్ ను వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొన్నది. ఈ సంఘటనలో బైక్ మీద ఉన్న అంజయ్యకు తీవ్రగాయాలు అయ్యాయి. అక్కడ ఉన్న గ్రామస్తులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును అక్కడ ఉన్నవారిని అడిగి తెలుసుకున్నారు. తీవ్రగాయాలు అయిన అంజయ్యను చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు గా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారును డ్రైవరును పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్షతగాత్రుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పి. హజరత్తయ్య తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### -నరసరావుపేట ఆర్. టి. ఓ పరంధమిరెడ్డి





**నరసరావుపేట. ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన దారులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి నరసరావుపేట ఆర్. టి. ఓ పరంధమిరెడ్డి పేర్కొన్నారు అని గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీషల్ సభ్యులు మరియు రోడ్డు సేఫ్టీ యన్. జి.ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు.ఆర్. టి. ఓ నూతనంగా భాద్యతలు స్వీకారం చేసిన సందర్భంగా వారిని తమ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసిన సందర్భంగా కలవటం జరిగింది అని, పేర్కొంటూ రవాణా శాఖ వాహనవినియోగదారుల కు సంబంధించిన అన్ని సేవలను ఆన్లైన్ ద్వారా పొందవచ్చు అని మధ్య వర్తుల ప్రమేయం లేకుండానే ఈ కార్యాలయంలో వాహన వినియోగదారులకు సేవలు అందించేందుకు ఈ కార్యాలయం పనిచేస్తుంది అని ఆర్. టి. ఓ గారు అన్నారు అని పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీషల్ సభ్యులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకటరామయ్య సారధ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు చేపట్టారు అని ముఖ్యంగా రోడ్డు భద్రతా కార్యక్రమాలఅవగాహన కోసం యన్. జి. ఓ సంస్థలను భాగస్వామ్యం చేశారు అని అందులో భాగంగానే మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ తరుపున నాకు గుంటూరు జిల్లారహదారి భద్రతా కమీటీ లో నాన్ అఫిషియో సభ్యులు గా అవకాశం వచ్చింది అని ఈ ప్రభుత్వం మహిళా సేవలకు ప్రోత్సాహం ఇచ్చే ప్రభుత్వం అని పేర్కొంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు భద్రత అనేది ఒక సామాజిక అంశం అని దీనిని ప్రతి ఒక్కరూ పాటించాలి అని అన్నారు. తదనంతరం నూతన ఆర్. టి. ఓ పరంధమిరెడ్డి ని శాలువతో సత్కరించటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సభ్యులు బాషా, కోటేశ్వరరావు, సాంబశివరావు బంగారయ్య లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన స్నేహ టీవీ క్యాలెండరు ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే జగన్, సీఐకనకారావు



**నందిగామ, జనవరి 31 ప్రజాపాలన :** పట్టణంలో, స్థానిక ఎమ్మెల్యే జగన్, సీఐ కనకారావు చేతుల మీదుగా ప్రజాపాలన వార్త ప త్రిక, స్నేహ టీవీ క్యాలెం డర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ప్రజాపాల న అధినే త అం దుగుల రత్నరాజు, దండా , మాధ వరావు,రహీం ,బంకా మహేష్, పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇత్తడి కిరణ్‌కి ఘన సన్మానం




**నరసరావుపేట. ప్రజాపాలన :** బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శిగా ఇత్తడి కిరణ్ ని నియమించినందుకు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఎన్జీవో హోమ్ లో సన్మాన కార్యక్రమం ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిన్ అసోసియేషన్ నాయకులు కంభంపాటి దేవదానం, సి హెచ్ ఆనంద్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవదానం , ఆనంద మాట్లాడుతూ జాతీయ పార్టీ అయిన బిజెపిలో రాష్ట్రస్థాయి పదవి పొందిన కిరణ్ కి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు . పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఇంకా ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇత్తడి కిరణ్ మాట్లాడుతూ తూ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళటం నా అదృష్టమని, రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్ , నరసరావుపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు పట్టణ నాయకులు అందరి ప్రోద్బలంతో రాష్ట్రస్థాయి పదవీ వచ్చిందని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు . ఈరోజు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని దేవదానం, ఆనంద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేటి నుండి అంగన్‌వాడీ కేంద్రాలు పునఃప్రారంభం



**విజయవాడ, ప్రజాపాలన:** స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కృత్తికా శుక్లా ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1 నుండి అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తిరువూరు ఐసీడీయస్ ప్రాజెక్ట్ సీడీపీవో సత్యవతి తెలిపారు. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా పని చేస్తాయని, ప్రభుత్వ సూచనలను అసరించి మెనూ అమల వుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు అంగన్వాడీ టీచర్లు ప్రీ స్కూళ్లు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని రత్నకుమారి వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరి స్కూల్స్ గా పనిచేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆట,పాటలు, కథలు వంటి వాటితో పాటు రూ.1000 ల విలువగల ప్రీ స్కూల్ కిట్టును అంగన్వాడీ టీచర్లకు వర్క్ షాప్ పెట్టి తయారు చేయించడం జరిగిందనీ,వీటితో చిన్నారులకు ఆంగ్ల మాధ్యమిక విధానంలో విద్యను అందించడం జరుగుతుందని సిడిపివో తెలియజేశారు.అలాగే గర్భవతులకు,7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు ఎప్పటిమాదిరిగా ఇంటికి రేషన్ ఇవ్వబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటింటికి రేషన్ పథకంపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, ప్రజాపాలన :** నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటింటికీ రేషన్ పథకంపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ పథకానికి సంబంధించి ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టులో ప్రభుత్వం హౌస్ మోషన్ పిటిషన్ వేసింది. కొద్దిసేపటి క్రితం పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.రాజకీయ పార్టీలు, నేతల జోక్యం లేకుండా పథకం నిర్వహించాలని ఆదేశిస్తూ దీనికి సంబంధించిన ప్రణాళిక తయారు చేసుకుని రెండు రోజుల్లో ఎస్ఈసీని కలవాలని స్పష్టం చేసింది. ఐదు రోజుల్లో ఈ అంశంపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం సూచించింది.రాజకీయ పార్టీల రంగులు ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రజా సంక్షేమ పథకాలు సొంత డబ్బులతో ఎవరూ చేయరని ట్యాక్స్ పేయర్స్ డబ్బుతో పథకాలు నిర్వహిస్తారనేది గుర్తుంచుకోవాలని పేర్కొంది. పేద ప్రజల కోసం పథకం కాబట్టి ఎస్ఈసీ సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అంతకు ముందు రాజకీయ పార్టీల రంగుల్లేకుండా పథకం నిర్వహించుకోవచ్చని ఎస్ఈసీ సూచించింది. దీనిపై ఏపీ సర్కార్ హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## ప్రజాపాలన స్నేహ టీవీ క్యాలెండరు ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జనవరి 31, ప్రజాపాలన :** జగ్గయ్యపేట ప ట్టణంలో,ప్రభుత్వ విప్, సామినేని ఉదయభాను గృ హంలో భాను చేతులమీదుగా ప్రజాపాలన వార్త ప త్రిక,స్నేహ టీవీ క్యాలెం డర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అందుగుల రత్నరాజు,దండా. రామకృష్ణ, దివ్వెల.హరీష్ , మాధ వరావు, రహీం తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)



జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 1 ఫిబ్రవరి 2021

# ఉదాసీనత మనదేశంలో కనిపిస్తుంది..!

రిపబ్లిక్ డే రోజున జరిగిన సంఘటనల దరిమిలా రైతు ఉద్యమకారులు తలపెట్టిన పార్లమెంటు ముట్టడి ఆగిపోయింది కానీ, ఉద్యమం వేడి చల్లారలేదు. శుక్రవారం నాడు రాష్ట్రపతి ప్రసంగాన్ని ప్రతిపక్షాలు బహిష్కరించడంతో మొదలుకుని, పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు మొత్తం ఏదో రకంగా ప్రభుత్వం తీవ్రవిమర్శలను ఎదుర్కొనక తప్పదు. కొవిడ్ కారణంగా కునారిల్లిపోయిన ఆర్థిక వ్యవస్థకు చికిత్సచేయడానికి, బాధితవర్గాలకు ఊరట కలిగించడానికి ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఏమి చేయబోతున్నదోనన్న కుతూహలం తీవ్రతను గమనిస్తే, ప్రజల అంచనాలను ప్రభుత్వం అందుకోవడం సాధ్యం కాదనే అనిపిస్తుంది. ఇప్పటికే, కేంద్రసాయం విషయంలో అసంతృప్తితో ఉన్న అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా ప్రతిపక్ష రాష్ట్రాలు గుర్రుగా ఉన్నాయి. తమిళనాడు, బెంగాల్, అస్సాం వంటి కీలకరాష్ట్రాలలో జరగనున్న ఎన్నికలు కూడా రాజకీయ వాతావరణాన్ని ఉద్రిక్తంగా మలిచే అవకాశం ఉన్నది.

అసంతృప్తులను అణచివేయడానికి ఏమి చేయాలో కౌటిల్యుని అర్థశాస్త్రం అనేక ఉపాయాలు చెప్పింది. అపరచాణక్యుడిగా పిలిచే కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలో రైతుల ఆందోళనను బలహీనపరచడానికి చేస్తూ వచ్చిన అనేక ప్రయత్నాలు ఏమంత ఫలితాన్ని ఇవ్వలేదు కానీ, రిపబ్లిక్ డే పరిణామాలు మాత్రం ఉద్యమకారులను కొంతవరకు ఆత్మరక్షణలో పడవేశాయి. ఫలితంగా ఉద్యమ నాయకత్వంలో కొంత దృఢత్వం సడలినప్పటికీ, తేరుకుని తమను తాము స్థిరపరచుకోవడానికి రైతులు ప్రయత్నిస్తున్నారు. ట్రాక్టర్ ర్యాలీ సందర్భంగా జరిగిన సంఘటనలకు కారకులెవరైనప్పటికీ, వాటికి కారకులు రైతు ఉద్యమకారులేనని విమర్శలు వచ్చినందున, ఆ వాతావరణంలో అణచివేతకు ఆమోదనీయత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఉద్యమనాయకుల మీద కేసులు మోపడం సరే, పెద్దగా అలజడి లేని ఢిల్లీ-యుపి సరిహద్దుల్లో రైతులను తొలగించడానికి కఠిన మార్గాలను అనుసరిస్తున్నది. గురువారం రాత్రిలోగా ఘాజీపూర్ నుంచి రైతులు ఖాళీచేసి వెళ్లిపోవాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అల్టిమేటమ్ ఇచ్చింది. కేంద్రం వెనుకాడుతున్న అంశాలలో కూడా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉత్సాహపడడం భవిష్యత్ పరిణామాలకు సూచిక కావచ్చు. అదే సమయంలో, ఆందోళన అంతా ఒకటి రెండు రాష్ట్రాల రైతులకు పరిమితం అని ప్రచారం జరిగినప్పటికీ, ట్రాక్టర్ ర్యాలీ సందర్భంగా వివిధ రాష్ట్రాలలో రైతు ఉద్యమానికి గట్టి సంఘీభావం వ్యక్తం కావడం గమనించవచ్చు. ఇప్పుడు జాతీయ ప్రతిపక్షాలు రైతులకు మద్దతుగా నిలబడడం వారి బలాన్ని మరింత పెంచు తుంది. నిలకడగా, సంయమనంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకువెడుతున్న రైతులను అభినందించాలి. అపశ్రుతులు ఎదురయినప్పుడు కూడా నిగ్రహంతో దిద్దుబాటు చేసుకోవడం వారి వివేకాన్ని సూచిస్తుంది.

రైతులకు మద్దతుగా రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించదలచిన పక్షాలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీలేవీ లేకపోవడం గమనించవచ్చు. తెలంగాణలో అధికార టిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ ఎటువంటి విమర్శనాత్మక వైఖరినీ ప్రకటించదలచుకోలేదని అర్థమవుతున్నది. రకరకాల కారణాల వల్ల కేంద్రం అంటే భయం, ఒక ఖచ్చితమైన వైఖరి తీసుకోవడానికి సంకోచం ఈ పక్షాల చొరవను హరిస్తున్నాయి. లేకపోతే, రెండు రాష్ట్రాలలో ప్రభుత్వాలకు అంతంత మెజారిటీ ఉండి కూడా కేంద్రం ముందు నంగిగా మెలగవలసి రావడం తెలుగువారి దురదృష్టం. ఈ బలహీనత కారణంగా, రాష్ట్రానికి హక్కుగా రావలసిన కేటాయింపులను కూడా గట్టిగా అడగలేని పరిస్థితి ఏర్పడుతున్నది. మరోవైపున, జాతీయ అధికారపార్టీ నేతలు వివిధ సంక్షేమపథకాలకు అయ్యే వ్యయం కేంద్రనిధుల నుంచే జరుగుతోందన్న వాదనను రెండు రాష్ట్రాలలోనూ బలంగా చేస్తూ ఉన్నారు. నిజానికి నిధులను కేంద్రం-రాష్ట్రాలు అన్న ప్రాతిపదికన చూడకూడదు. నిధులన్నీ పన్నుల నుంచి సుంకాల నుంచి సమకూరేవే. కేంద్రం చేసే వ్యయం రాష్ట్రా లలో జరగవలసిన వ్యయమే తప్ప, కేంద్రానికి వేరే భూభాగమేమీ ఉండదు. కానీ, ఆపత్కాలంలో కూడా అవసరమైన కేటాయింపులను ఇవ్వడమో, కనీసం రుణం తెచ్చుకునే వెసులుబాటు కల్పించడమో చేయకుండా రాష్ట్రాలను ఇబ్బంది పెట్టడం మంచిది కాదు. పైగా, అప్పు తెచ్చుకోవడానికి ఆలస్యంగా అనుమతించినప్పుడు కూడా, ప్రపంచబ్యాంకు మాదిరిగా అనేక షరతులు విధించడం ఫెడరలిజానికి విరుద్ధమైన నడవడిక అవుతుంది.

దేశంలోని సందడిని, జీవాన్ని కట్టడిచేసిన కరోనా కాలాన్ని కూడా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు చేయడానికి, విదేశాలతో ఒప్పందాలు చేసుకోవడానికి, ఇంకా అనేక వివాదాస్పద నిర్ణయాలు చేయడానికి కేంద్రం ఉపయోగించుకున్నది. ఇప్పుడు మరిన్ని అమ్మకాలు కూడా జరగనున్నాయి. నవభారతపు ఆత్మనిర్భరతకు ప్రతీకగా నిలిచిన జీవిత భీమా సంస్థను కూడా పరాధీనం చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. వీటి గురించి ఎవరైనా సభల్లో మాట్లాడతారో లేదో తెలియదు. ఇక, వైరస్ నుంచి విముక్తిని ప్రసాదించగల టీకా మందు పంపిణీపై కూడా ప్రజాప్రతినిధులు దృష్టి సారిస్తే మంచిది. ఏ మందు ఉపయోగించాలి దగ్గర నుంచి, ఎవరెవరికి ముందు అన్న ఎంపిక వరకూ అనేక చర్చనీయాంశాలు న్నాయి. మరో వైపు, టీకా మందుపై ప్రజలలో అనేక సంశయాలున్నాయి. భారతదేశంతో రాకపోకలున్న అనేక దేశాలలో కొత్త పోకడలతో కరోనా విజృంభిస్తోంది. కట్టడి విషయంలో పూర్తి ఉదాసీనత మన దేశంలో కనిపిస్తోంది. వ్యాధి నిరోధం, టీకా పంపిణీ వంటి బృహత్కార్యక్రమంపై అన్ని పక్షాల ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలి.

# రైతు ఉద్యమం నేర్పుతున్న పాఠాలు

ప్రజా ఉద్యమాన్ని నడుపుతున్నపుడు పరిస్థితులు అన్నివేళలా ఒకేలా ఉండవు. ఉద్యమం ఏ రూపమైనా తీసుకోవచ్చు. ఫలితాన్ని సాధించే దిశగా వేగంగా అడుగులేయవచ్చు. నిరాశా నిస్పృహతో ఫలితం ఇవ్వకుండా ఉద్యమాన్ని తాత్కాలికంగానే, శాశ్వతంగానో వాయిదా వేయాల్సి రావచ్చు. కానీ ఉద్యమ నిర్వహణ బాధ్యత చేపట్టిన వారికుండాల్సిన లక్ష్య శుద్ధి, మార్గ శుద్ధి, తాము జనం ముందుకు తెచ్చిన ఎజెండా పట్ల నిబద్ధత, విశ్వాసం ఉంటే చేజారుతున్న ఉద్యమాన్ని తిరి చేజిక్కించుకోవచ్చని దేశవ్యాప్తంగా సాగుతున్న రైతు ఉద్యమం రుజువు చేస్తోంది. జనవరి 29న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఆర్థిక సర్వేలో కూడా లక్ష్య సిద్ధి, దూరదృష్టి, వ్యూహదక్షత ఉంటే నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించుకోవటం కనీసం సాధన దిశగా అడుగులు వేయటం సాధ్యమే అని పేర్కొంది కూడా.

జనవరి 26 తర్వాత ఈ ఉద్యమ తీరుతెన్నులేమిటా అని గత వారం రోజులుగా దేశమే కాదు, ప్రపంచం కూడా ఆందోళనతో చూసింది. విదేశాల్లో ఉన్న భారతీయులు నిద్రపోతున్నారో లేదో తెలీదు కానీ లేవగానే సోషల్ మీడియాలో వచ్చే తాజా వార్తల కోసం ఫోన్ చేతబట్టుకుంటున్నారు.

గణతంత్ర దినోత్సవం నాడు పాలకపక్షం, కాషాయదళాల వికృత చేష్టలు చూసిన తర్వాత ఉద్యమాన్ని అభాసుపాలు చేసేందుకు, ప్రజలను ఉద్యమిస్తున్న రైతుల కు వ్యతిరేకంగా రెచ్చగొట్టడానికి శాయశక్తులా ప్రయత్నం జరిగింది. చివరకు షాహీన్‌బాగ్ నిరసన శిబిరం మీదకు అగంతకులను పురికొల్పినట్లే సింఘు సరిహద్దుల్లో నడుస్తున్న రైతు ఉద్యమ శిబిరం పై దాడికి కొందరు యువకులు ప్రయత్నించారు. పక్కనే ఉన్న పోలీసు అచేతనంగా చూస్తూ ఉండిపోయారు. ఈ దాడి తర్వాత సోషల్ మీడియా వీడిలో ఓ కానిస్టేబుల్ "మా చేతులతోనే మా తండ్రుల్లాంటి రైతుపై దాడులు చేయిస్తున్నార"ని భోరున ఏడ్చాడు. మరోవైపున ఉత్తరప్రదేశ్ నుండి ఢిల్లీకి చేరే మార్గంలోని ఘాజీపూర్ సరిహద్దు వద్ద ఉన్న నిరసన శిబిరాన్ని ఖాళీ చేయించటానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పోలీసు, పారామిటరీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసింది. పదుల సంఖ్యలో వాహనాల్లో వేమంది పోలీసు యంత్రాంగం సోకాల్డ్ శాంతి భద్రతు కాపాడేందుకు సన్నద్ధం అయ్యింది. నిరసన శిబిరానికి నీళ్ళ సరఫరా, కరెంట్ సరఫరా నిలిపి వేయాని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఆదేశించింది. అప్పటికే అంధభక్తులు సోషల్ మీడియాలో హవాలో చెలాయిస్తూ వచ్చారు. దానికి కావాల్సిన వీడియో కోసం కొంత మంది జాతీయ. జెండాలు పట్టుకుని మీరు లాఠీ చార్జ్ చేయండి మీ వెంట. మేం ఉన్నామంటూ పోలీసులకు భరోసా గా బరిలోకి దిగారు. ఇవన్నీ గమనించిన తర్వాత అటు నిరసనకారులు, ఇటు పరిశీకులి ఆందోళనకు గురయ్యారు. అప్పటికే రైతుఉద్యమ నేతల పై దేశద్రోహం కేసులు బనాయించటానికి ఎఫైఆర్ లు సిద్ధమయ్యాయి. నాయకుల ఆచూకీ తెలుపాల్సిందిగా నోటీసులు సిద్ధమయ్యాయి. ఓ వైపు రాచమర్యాదలు లేకపోయినా విజ్ఞాన్ భవన్‌లో పది సార్లు చర్చల కోసం కేంద్ర మంత్రుల బృందాన్ని కలిసిన రైతు ఉద్యమ నాయకులు నేడు దేశ ద్రోహులయ్యారు. ఈ ఎఫైయార్ నమోదయ్యాక తిరిగి చర్చల కోసం ఆ నేతలను ప్రభుత్వం పిలుస్తుందా లేదా అన్నది ఆసక్తిరమైన అంశం.

అయితే 4 గంటల్లో మొత్తం పరిస్థితి మారిపోయింది. ప్రభుత్వ అంచనాలు తారుమారయ్యాయి. ఘాజీపూర్ సరిహద్దుల్లోకి లక్షల మంది రైతులు కదిలి వచ్చారు. ఈ జనసముద్రాన్ని చూసిన తర్వాత ఏమి చేయాలో తోచని యుపి ప్రభుత్వం ఓ అడుగు వెనక్కు వేసింది. రైతు శిబిరంపై దాడికి పంపిన దళాలను వెనక్కు రప్పించింది. ఇది బహుశా సమకాలీన ప్రజా ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయాల్సిన అధ్యాయనం అని చెప్పకతప్పదు.

ఎర్రకోట వికృత చేష్ట తర్వాత మసకబారుతుందనుకున్న ఉద్యమం తిరిగి ఉదయిస్తున్న సూర్యభానుడిలా ఎలా నిబడినదన్నది తెలుసుకోవటంలోనే ఉద్యమకారులు, ఉద్యమ కార్యకర్తలు, ప్రజ, నాయకులు నేర్చుకోవాల్సిన పాఠాలు ఉన్నాయి.

ఉద్యమ లక్ష్యాలు ప్రజ ఆకాంక్షలు ఒకటే అయినప్పుడు ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు ఉద్యమాన్ని కాపాడుకుంటారని, కాపాడుకున్నారని ఆధునిక భారత చరిత్రలోనే అనేక సందర్భాల్లో చదువుకున్నాము. కానీ అటువంటి సందర్భాన్ని నేడు మనం కళ్లారా చూస్తున్నాము. జనవరి 26 ఘటన తర్వాత మీడియా ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉద్వేగానికి గురైన భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేష్ తికాయత్ ఏడ్చేశాడు. మనకున్న సాంప్రదాయంలో నాయకత్వ స్థాయిలో ఉన్న వాళ్లు భావోద్వేగాల ను అదుపులో ఉంచుకోవాలని, ఊపుతాపులు ఎన్ని ఎదురైనా మనో నిబ్బరంతో ఉండటం, ముఖం మీద చిరునవ్వు చెరగకుండా ఉండగలగటం నాయకత్వ దక్షతకు నిదర్శనం అని చెబుతుంటారు. కానీ లక్షల మంది రైతు సైన్యాన్ని నడిపిస్తున్న తికాయత్ చిన్న పిల్లాడిలా ఏడ్చేయటంతో మీడియా కూడా నవ్వుకుంది. కానీ ఆ కన్నీళ్లే పశ్చిమ ఉత్తర ప్రదేశ్ సరిహద్దు జిల్లాల నుండి లక్షలాది మందిని కదిలించాయి. వారి మనసును కదిలించాయి. ఎక్కడికక్కడ గ్రామసభలు జరపుకుని ఘాజీపూర్ సరిహద్దుల్లో జరిగే రైతు మహా పంచాయత్ కు హాజరు కావాలని గ్రామ గ్రామాన యువకులు కదిలారు. గ్రామంలో ఉండే రెవిన్యూ సిబ్బంది, గ్రామ నౌకర్లు చాటింపు వేశారు. కొందరైతే చచ్చినా నిరసన శిబిరంలోనే చస్తాం అంటూ భార్యా పిల్లలతో సహా బయల్దేరారు. మరికొన్ని గ్రామాల్లో నిరసనకు దూరంగా ఉండటాన్ని నిరసిస్తూ యువకులకు మహిళలు పసుపు కుంకుమ, గాజులు అందచేశారు. ఈ వివరాన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావటం మరింత మందిని కదిలించింది. ఢిల్లీ నుండి ఇటువంటి ఆందోళనకు సహజంగా దూరంగా ఉండే సోకాల్డ్ మధ్యతరగతి కూడా కొంత మంది కదిలి ఘాజీపూర్ సరిహద్దుకు చేరుకున్నారు. దాంతో ఉద్యమానికి కొత్త ఉత్సాహం వచ్చింది. అంతమందిని చెదరగొట్టాలంటే పది జలియన్‌వాలాబాగ్ లు కావాలి.

సాధారణంగా ఉద్యమం నిర్మించేటప్పుడు నడిపించేటప్పుడు కొంత కాలం గడిచాక నిర్వేదం ఆవరిస్తుంది. నిరాశ కమ్మేస్తుంది. ఉద్యమ నినాదాలు, డిమాండ్లకు స్పందించకుండా ఉండటమే ఉద్యమాన్ని నీరుగార్చేందుకు రాజ్యం అనుసరించే వ్యూహాల్లో కీలకమైనది. కిల్లింగ్ బై సైలెంట్. ఎదుటి వాళ్లు స్పందించక పోతే తిట్టే వాడికి కూడా నోరు నెప్పి పుడుతుందన్నది మన సామెత. ఈ సామెతను తరచు ప్రభుత్వాలు అనాలోచితంగానే అమలు చేస్తూ ఉంటాయి. సెప్టెంబరు నుండీ రైతు ఉద్యమం పట్ల కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే వ్యూహాన్ని అమల్లో పెట్టింది. అయితే ఇటువంటి పన్నాగాలు ఏమీ రైతుల మనోధైర్యాన్ని లక్ష్య శుద్ధిని కదలించలేకపోయాయి. ప్రభుత్వ వ్యూహానికి ప్రతి వ్యూహం అన్నట్లు రాష్ట్రాలకు పరిమితం అయిన ఉద్యమం ఢిల్లీకి తరలి వచ్చింది. ఢిల్లీ సరిహద్దులు దిగ్బంధనం చేశాక కూడా కేంద్రం దాదాపు రెండు నెలల పాటు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. అయినా ఉద్యమం నీరసించలేదు. హతమైన బెటాలియన్ స్థానంలో కొత్త బెటాలియన్ వచ్చి యుద్ధాన్ని కొనసాగించినట్లు సింఘు, టిక్రి సరిహద్దుల్లో ఉన్న జనం అనేక అవసరాల రీత్యా వెనక్కు వెళ్లాల్సి వచ్చినప్పుడు కొత్త జనం వచ్చి చేరారు. పాలకపార్టీ ఎన్నికల సభలకు జనాన్ని తరలించినట్లుకాదు. 1960, 70, 80 దశకాల్లో వామపక్ష ఉద్యమాల్లో పాల్గొటానికి జనం ఇలానే వచ్చే వాళ్లు.

ఉద్యమించకుండా లొంగిపోయే కంటే పోరాడి ఓడిపోవటమే సరైనదని నమ్మారు రైతులు. చిన్న చిన్న సమస్యకు కూడా కిందా మీదా అయి మనో స్థైర్యం కోల్పోయి మానసిక రుగ్మతకు గురైన ఆత్మహత్యకు పాల్పడే హైటెక్ తరానికి రైతు ఉద్యమం అందిస్తున్న వ్యక్తిత్వ వికాస పాఠం ఇది. బహుశా ఈ ఉద్యమాన్ని అధ్యయనం చేయటం వెయ్యి వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదవటంతో సమానం అని చెప్పాలేమో.

ప్రజల కోసం ప్రజ మధ్య నిలబడకుండా ఉద్యమాన్ని నిర్మించలేము అన్నది ఈ ఉద్యమం నుండి మనం నేర్చుకోవాల్సిన మరో పాఠం. ఈ విషయంలో ప్రతిపక్షాలు ఎంత ఘోరంగా విఫలమయ్యాయో రైతు ఉద్యమం మరోసారి గుర్తు చేస్తోంది. ఫెడరల్ ఫ్రంట్, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలంటే విమానాలేసుకుని పరిగెత్తే ప్రాంతీయ పార్టీ అధినేతలు ఇలాంటి ప్రజా ఉద్యమాన్ని విస్తరింపచేసే విషయంలో మాత్రం కాలు కూడా కదపని పరిస్థితిని మనం చూస్తున్నాము. మరోవైపున రాజకీయనాయకులు తండోపతండాలు గా మీడియాలో కనిపించాలన్న కోరికతో నిరసన శిబిరాల ను సందిర్శంచే పరిస్థితి కూడా ఈ ఉద్యమంలో కనిపించటం లేదు. ఏ ఉద్యమాన్ని అయినా ప్రతిపక్షాలు రెచ్చగొడితేనో, విదేశీ శక్తులు రెచ్చగొడితేనే జరుగుతాయి తప్ప మోడీగారి హయాంలో సకలం క్షేమం, యోగం అన్న వాదన ఒకటి గత ఏడెనిమిదేళ్ల కాంలో వినపడుతూ వస్తోంది. అందుకే జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాయంలో విద్యార్థులు ఆందోళనకు దిగినా, జామియా మిలియా విద్యార్థులి పోలీసు కాల్పులకు నిరసనగా ఓఖ్లా రహదారులన్నీ నిరసన నినాదాల తో నింపినా, షాహీన్ బాగ్‌లో వేల సంఖ్యలో మహిళలు చలికి కూడా తట్టుకుని ఉద్యమ శిబిరంలో నిల బడ్డా వీటన్నింటి వెనకా ఓ రాజకీయ హస్తాన్ని, విదేశీ హస్తాన్ని వెతికి మరీ చూపించి ఉద్యమాన్ని అభాసుపాలు చేయటానికి కాషాయదళం, ప్రభుత్వం, గోరుముద్దలు తినే మీడియా చేయని ప్రయత్నం లేదు. రైతు ఉద్యమం రాజకీయ నేతృత్వం నుండి కావల్సిన సహాయ సహకారాకు, సూచనలు, సహాలు తీసుకుంటూనే ఇటువంటి ముద్ర పడకుండా జాగ్రత్తగా సంయమనంతో వ్యవహరించటం ఈ ఉద్యమంలో మరో కోణం. భవిష్యత్తు ఉద్యమాలు ఈ ఎత్తుగడను ఆచరణలో పెట్టడం మరింత ఫల ప్రదమైన ఉద్యమ నిర్మాణాలకు దారితీస్తుందనటంలో సందేహం లేదు.

ఈ ఉద్యమం మన ముందుంచుతున్న మరో ఉద్యమ నిర్మాణ వ్యూహం మీడియా మేనేజిమెంట్. లక్షల సంఖ్యలో రైతుకు ప్రత్యక్షంగా ఇంత కాలం పాటు నిరసన శిబిరాల్లో పట్టుదలతో పాల్గొంటున్నా గోరు ముద్దలు తినే మీడియా మాత్రం ఈ మహోద్యమాన్ని దేశానికి చూపించేందుకు సిద్ధం కాలేదు. పైగా విద్వేషం నిండిన తప్పుడు ప్రచారం మాత్రం సునామీలా ప్రజల ను ముంచెత్తుతోంది. నిన్న సాయంత్రం ఓ టీస్టాల్‌లో టీ తాగటానికి వెళ్లితో ఎదురుగా కూర్చున్న ఇద్దరు యువకులు మాట్లాడుకుంటున్నారు. 'ఈ ఉద్యమం కంపనీలు నడుపుతున్న ఉద్యమం. రైతులు లేరు. కేజ్రీవాల్, కాంగ్రెస్, కమ్యూనిస్టులు, విదేశీ కంపెనీల నుండి చందాలు తీసుకుని నడుపుతున్నాయి. అందుకే గుర్గావ్, మీరట్, కురుక్షేత్ర వంటి ప్రాంతాల నుండి ప్రజలే ఉద్యమ శిబిరాల పై దాడికి సిద్ధమవుతున్నారు. ఢిల్లీలో కూడా లక్షల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి ఉద్యమకారులను అరెస్టు చేయాలని, ధర్నా శిబిరాలు ఖాళీ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు' అన్నది వారి మాటల సారాంశం. సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి వెళ్లేసరికి అమెరికాలో ఉన్న సోషల్ మీడియా మిత్రలు ఇదే విషయాన్ని వాట్సప్‌లో పెట్టి బిజెపి శ్రేణుల్లో జరుగుతున్న ప్రచారం ఇది అని చెప్పారు. జనవరి 26 ఘటన గురించి జాతీయ జెండా గురించి మీడియా చేసిన వికృత ప్రచారం, అభూతకల్పనలు దేశమంతా ప్రచారమయ్యాయి. కానీ శాంతియుతంగా మూడున్నర లక్షల వాహనాతో ఢిల్లీ సరిహద్దుల్లో క్రమశిక్షణతో సాగిన రైతు రిపబ్లిక్ పేరేడ్ వీడియోలు వెలుగు చూడటానికి రెండు రోజులు పట్టింది. అది కూడా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారానే. ఎన్డీటీవి లాంటి ఒకటో రెండో దేశీయ టివి ఛానెళ్లు మాత్రమే ఈ వీడియోలు చూపించాయి. ఈ ఉదాహరణలు అభూతకల్పనలు ఏ స్థాయిలో ప్రజల కు చేరుతున్నాయో చెప్పేందుకు మాత్రమే ప్రస్తావిస్తున్నాను.

జనవరి 27 సాయంత్రం, 28 ఉదయం ఘాజీపూర్ కు చేరిన గోదీ మీడియా ఛానళ్లన్నీ ఒకటే వార్తను ప్రసారం చేశాయి. ధర్నా శిబిరాల నుండి రైతు వెనక్కు వెళ్తున్నారు. సామాన్లు సర్దేస్తున్నారు. చాపలు చుట్టేస్తున్నారు. వాహనాలు ఖాళీ అవుతున్నాయన్నవే ఈ వార్తలు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రసారం చేయటం ఉద్యమిస్తున్న సాధారణ ప్రజలు, ఉద్యమ విజయాన్ని కాంక్షిస్తున్న సాధారణ ప్రజలను తప్పుదారి పట్టించటమే. సహజంగానే ఈ వార్తలు నిజమని నమ్మిన వాళ్లు 28 రాత్రికి పశ్చిమ ఉత్తరప్రదేశ్ నుండి ఘాజీపూర్‌కు తరలి వచ్చే వాళ్లుకాదు. వాస్తవం దీనికి భిన్నంగా ఉంది కాబట్టే లక్షలాదిమంది ఘాజీపూర్ చేరుకున్నారు. దీనికి కారణం ఉద్యమమే తనకి కావల్సిన ప్రసార మాధ్యమాల ను తానే సృష్టించుకుంది. ట్రాలీ టైమ్స్ పత్రిక నడుపుతోంది. యూట్యూబ్, ట్విటర్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రాం, టెలిగ్రాం వంటి అనేక మాధ్యమాల ద్వారా తమ వాయిస్ తామే వినిపించేందుకు సిద్ధమయ్యారు. చివరకు గోదీ మీడియాను ధర్నా శిబిరం చాయలకు కూడా రావద్దని హెచ్చరించారు. ఇటువంటి పరిస్థితి సిఎఎ, ఎన్నార్సీ నిరసన సందర్భంలో కూడా జరిగింది. కానీ దానికంటే మరింత నిర్మాణాత్మకంగా ఇప్పుడు జరగటం గమనించాల్సిన విషయం. ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలు, వామపక్షాల పై విరుచుకుపడే సంఘపరవారం అక్షౌహిణీ సేనలు రైతుపై దేశద్రోహులన్న ముద్ర వేయటానికి ఉబలాటపడ్డా ఫలితం దక్కలేదు. పైగా వికటించింది. దీనికి కారణం ఉద్యమం తనదైన మీడియాను సృష్టించుకోవటం, నేరుగా ప్రజతో, కనీసం ఉద్యమంతో ప్రత్యక్ష పరోక్ష సంబంధం ఉన్న ప్రజలతో కాంటాక్ట్‌లో ఉండగటమే. దాంతో పాటు నోటికొచ్చినట్టు మాట్లాడే గోదీ మీడియా వికృత వ్యాఖ్యకు కుంగిపోకూడదు. లొంగిపోకూడదు. రెచ్చిపోకూడదు అన్నది ఈ ఉద్యమం నేర్పుతున్న పాఠం.

నేటి భారతదేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయటమే మహా పాపం అన్న భావన విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. లేదా ప్రచారంలో పెట్టబడింది. గత ఆరేళ్లల్లో గొంతెత్తిన ప్రతివాళ్లూ దేశద్రోహం కేసులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రైతుఉద్యమానికి దాపురించలేదు. చివరకు సుప్రీం కోర్టు సైతం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయటం ప్రజల హక్కు అని ధృవీకరిస్తూ ప్రకటించాల్సి వచ్చింది.

ఇక్కడే మరో విషయాన్ని కూడా గుర్తు చేయాలి. నేడు కేంద్రంలో పదవులు వెలగబెడుతున్న నాయకులు, ఎంపీలు, వివిధ రాష్ట్రాల్లో మంత్రులుగా ఉన్న వాళ్లూ అందరూ ఎమర్జెనీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొన్న వాళ్లే. నాడు వివిధ పార్టీల్లో విద్యార్థి యువజన రాజకీయాలు నడిపిన వాళ్లే నేడు ఎంపీకు, మంత్రుకు, ప్రధానిగా గద్దెనెక్కారు. కానీ నేటి తరం మాత్రం రాజకీయాల గురించి మాట్లాడకూడదని నిషేధం విధిస్తున్నారు. ఈ నిషేధం నుండి ప్రజలు బయట పడనంత కాలం ప్రజా ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యం అంటే ఏదో తప్పు చేస్తున్నామన్న భావనకు ప్రజలను గురి చేస్తుంది. ఈ వాదన అర్థం లేని వాదన అని, ప్రభుత్వాన్ని నిలదీయటం ప్రశ్నించటం ప్రజల హక్కని రైతు ఉద్యమం మరోసారి నిరూపించింది.

ఇక సంఘీభావం గురించి. సాధారణంగా ఇంత వరకూ దేశంలో సాగిన అన్ని ఉద్యమాల్లోనూ పౌర సంఘీభావం కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మూడు దశాబ్దాలు గా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడుతున్నా పౌర సమాజం నుండి తగిన సంఘీభావం వ్యక్తం కాకపోవటం, ఈ కార్మికోద్యమంలో పౌర సమాజం భాగస్వామ్యం తీసుకోకపోవటంతో ఎంతో సమరశీ పోరాటాకు సైతం ఏదో ఒక స్థాయికి వచ్చాక నీరసించాల్సి వచ్చింది. గుర్గావ్ మారుతి సుజుకి పరిశ్రమ కార్మికుల పోరాటమే దీనికి ఉదాహరణ. పౌరసత్వ చట్ట సవరణ వ్యతిరేక ఉద్యమంలో జనబాహుళ్యం భాగస్వామ్యం మెరుగ్గానే ఉన్నా ముస్లిం బూచి, కరోనా బూచి చూపించి ప్రభుత్వం గట్టెక్కగలిగింది.

కానీ సమాజంలోని మిగిలిన అన్ని తరగతుల కంటే రైతాంగం పట్ల ఓ రకమైన సానుభూతి ఉంది. దీంతో ఎక్కడికక్కడ రైతు ఉద్యమానికి సంఘీభావంగా నిరసనల్లో పెద్ద సంఖ్యలో ప్రజు పాల్గొన్నారు. వివిధ దేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు కూడా ఆయా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చారు. రైతు ఉద్యమానికి అందినంత సంఘీభావం మిగిలిన ఉద్యమాలకు దక్కలేదు. ఈ ఐక్యత రానున్న ఉద్యమాలకు పెద్ద స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇదే సంఘీభావాన్ని భవిష్యత్తు పోరాటాల్లో రైతాంగం కూడా ప్రదర్శించగలిగితే ప్రజా ఉద్యమాలు సాధించే విజయాలు గణనీయంగా పెరుగుతాయి.

మరో కీలక అంశం ఉద్యమ నిర్వహణ క్రమంలో ఏదన్నా తప్పు జరిగితే ఆ తప్పుకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగానీ సంబంధం ఉన్నప్పుడు నాయకత్వం వ్యవహరించాల్సిన వైఖరి గురించి. సాధారణంగా ఉద్యమ వ్యూహాన్ని రూపొందించే నాయకత్వం ఉద్యమ నిర్వహణ క్రమంలో జరిగే పొరపాట్లను గుర్తించటానికీ, వాటిని తప్పని చెప్పటానికీ అంత సుముఖంగా ఉండదు. కానీ రైతు ఉద్యమం ఈ సహజ నాయకత్వ ధోరణికి భిన్నంగా వ్యవహరించింది. జనవరి 26న జరిగిన వికృత చేష్టను ఖండించటానికి వెనకాడలేదు. పైగా ఈ వికృత చేష్టకు ప్పాడిన వారి రాజకీయాలేమిటో, వారి వెనక ఎవరున్నారో కూడా బేషరతుగా విచారణ జరింపించాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. దాంతో ఈ వికృత చేష్టలు, అగంతక చర్యల ద్వారా ఉద్యమాన్ని అభాసు పాల్జేయాన్న కుతంత్రం పెద్దగా ఫలించలేదు. తప్పు జరిగితే క్షమాపణ అడగాలే తప్ప బ్లాక్‌మెయిలింగ్ కుయుక్తులకు అవకాశం ఇవ్వకూడదన్నది రైతు ఉద్యమ నాయకత్వం చేస్తున్న హెచ్చరిక.

చివరిగా రైతు ఉద్యమం విజయం సాధిస్తుందా లేదా అన్నది అనేక అంశాపై ఆధారపడి ఉంటుంది. అన్ని రకాలు గా ఒంటరిపాట్కెనా బిజెపి, ప్రభుత్వం చేతిలో అత్యంత శక్తివంతమైన రాజ్యాంగ యంత్రం, ఆర్థిక వనరులు, అంతర్జాతీయ పెట్టుబడి దీవెనలు ఉన్నాయి. ఏ ఇతర ప్రభుత్వానికీ లేని విధంగా ఈ ప్రభుత్వానికి, దానికి నాయకత్వం వహిస్తున్న పార్టీకి సైద్ధాంతిక ఊపిరి గా ఉన్న సంఘపరివారం వెంట ఏ వికృత చేష్టకైనా సిద్ధమయ్యే అక్షౌహిణీ సైన్యాలు రెడీగా ఉన్నాయి. ఇంతటి దుర్గమమైన మార్గంలో భవిష్యత్తు ఉద్యమాలు ప్రయాణించాల్సి ఉంటుంది.

తాజాగా శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేను గమనిస్తే ప్రభుత్వం రైతు ఉద్యమంతో తలపడేందుకే సిద్ధంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఆర్థిక సర్వేలో రైతు ఉద్యమం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వటానికి బదుగా వ్యవసాయరంగంలో సంస్కరణలు ఒక దేశం ఒక మార్కెట్‌ను నిర్మించటంలో కీలేక సాధనాలని ప్రస్తావించింది. పైగా 2001 నుండీ ప్రభుత్వం నియమించిన వివిధ కమిటీల పేర్లు, తేదీలు ప్రస్తావించి ఇవన్నీ ప్రజలజు సంప్రదించటంలో భాగమేనని బుకాయించబూనుకుంది. అంటే పది దఫాల చర్చల్లో కానీ, ఏడాదిన్నర పాటు చట్టాల అమలు వాయిదా వేస్తామన్న హామీలో కానీ నిజాయితీ లేదని ఆర్థిక సర్వే రుజువు చేస్తోంది. అంటే రానున్నది రణతంత్రమే. ఈ రణతంత్ర వ్యూహ రచనలో రైతు ఉద్యమ నాయకత్వం ప్రదర్శించే నైపుణ్యం, అప్రమత్తత, జాగ్రత్త, లక్ష్య శుద్ధి ఎదుర్కొనేందుకు చేయాల్సిన సన్నాహాలు ఆధారపడి ఉంటాయి.

జయాపజయాల మాట అటుంచి రేపటి భారత నిర్మాణానికి దారిదీపం రైతు ఉద్యమం అని చెప్పవచ్చు.

**కొండూరి వీరయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్**

## మత రాజకీయాల లక్ష్యం ఏంటో తెలుసా??

బి.సీ లను ఉద్యమాల వైపు నడవకుండా భక్తి వైపు నడిపించాలి సంఘటితం కాకుండా బానిసలుగా మార్చాలనే కుట్ర (మండల్ నివేదిక బొందపెట్టాలి, కమండలం చేతిలో పెట్టి, బడి గంట బందుపెట్టి గుడి గంటలు మోగించాలి మతం పేర చేస్తున్నది ఇదే మనం బీసి లను మేల్కొలిపి భక్తి నుండి సత్యం వైపు నడిపించాలి) అంబేడ్కర్, పూలె, పెరియార్ దారిలో బహుజనులను నడిపించాలి. అయోధ్య రామ మందిరం 1500 కోట్లతో యాదాద్రి 1500 కోట్లతో తెలంగాణలో కడుతున్నారు, వీటిని ఎవరు కట్టమన్నారు చదువు ను మొత్తం ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి, బహుజనులకు ఉపయోగపడే వి మాత్రం ప్రైవేట్ పరం,కానీ ఈ దేవాలయాల్లో ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ,ల లో ఎవరి నైనా పూజారిని చేయగలరా, ఈ దేశంలో బహుజనులు విద్యా వాంతులు అయితే మాపై తిరగబడతారు అని మతం ముసుగులో బహుజనులు ఏకం కాకుండా రాజ్యాధికారానికి, చదువుకు దూరం చేసే కుట్రలు జరుగుచున్నాయి ఇకనైనా బహుజనులు మేల్కోవాలి.

## అర్బన్ ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరుకులు




**విజయవాడ, జనవరి 31 (ప్రజాపాలన) :** జిల్లాలోని అర్బన్ ప్రాంతాల్లోని 560 చౌక ధరల దుకాణాల నుండి మొబైల్ వాహనాల ద్వారా ఇంటివద్దకే రేషన్ సరుకులు సోమవారం నుంచి అందజేయబడతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ మాధవి లత తెలిపారు. కార్డుదారులకు బియ్యం కందిపప్పు పంచదార మొబైల్ వాహనం ద్వారా ఫిబ్రవరి 1 నుంచిఅందించబడుతున్నాయి అన్నారు. ఈ దృష్ట్యా కార్డుదారులు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

## లల్లూ ప్రసాద్ యాదవ్ త్వరగా కోలుకోవాలని శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు







**బాపట్ల ప్రజాపాలన :** లల్లూ ప్రసాద్ యాదవ బీహార్ మాజీ ముఖ్యమంత్రి రైల్వే శాఖ మాజీ మంత్రి ఆర్జేడీ పార్టీ అధినేత వైద్యం నిమిత్తము ఐయమ్స్ చేరిన సందర్బంగా వారు పూర్తి ఆయురారోగ్యములతో తిరిగి ప్రజా జీవితము లోనికి వచ్చేటట్లు ఆశ్వీరాదాము అందించ వలసిందిగా ఆ దేవదేవుడు శ్రీకృష్ణ భగవానుని కృష్ణుడు గుడి దర్శి పెదమస్తాన్ నగరములో యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు, తదనంతరం డాక్టర్ రబీసీరీల్ బాపట్ల ప్రభుత్వ వైద్యాశాల. సిబ్బంది పర్యవేక్షణలో పట్టెం చెంచు పున్నయ్య ముఖ్య అథితిగా ఇన్ పేషెంట్లకు పండ్లు పంపిణి చేయుట జరిగినది,ఈ సందర్బంగా బి సి అధ్యక్షుడు గొర్ల శ్రీనివాబీసీ రావు మాట్లాడుతూ లల్లూ యాదవ్ ప్రసాద్ సేవలు గురించి గురతు చేస్తూ వారు తిరిగి సంపూర్ణ ఆయురారోగ్యములతో ప్రజా జీవితము లోనికి అడుగిడిప్రజా సేవ చేసే అవకాశమును కల్పించవలసినదిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియ చేసినారు ఈ సందర్భముగా ముఖ్య అధితి పట్టెం చెంచు పున్నయ్య మాట్లాడుతు లాలూ ప్రసాద్ సేవలను కొనియాడినారు ఈ కార్యక్రమములో లంబు సాంబయ్య అడ్వకేట్ ఆవుల వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ శ్రీ భావపురి విద్యాసంస్థలు కన్నెటి ప్రసాద్ ప్రభుత్వ టీచర్ ధనేకుల శ్రీకృష్ణ సచివాలయ ఉద్యోగి ఇండేటి వెంకటేశ్వర రావు మాజీ సైనిక ఉద్యోగి బోయిన శ్రీనివాస రావు ఏజీ కాలేజీ గొర్ల ఆంజనేయ ప్రసాద్ సోమేశ్వరాలయ బోర్డు మెంబెర్ బత్తుల సాయి చైతన్య విద్యా సంస్థలు కర్నేటి ఏడుకొండలు,రిటైర్డ్ ఎంప్లాయ్ వడ్లమూడి రాజశేఖర్ గవర్నమెంట్ హాస్పిటల్ శానిటరీ సూపర్ వైజర్ పేర్ల సీతారామాంజనేయులు జీవిత భీమా తోట దుర్గా రావు మాజీ సైనిక ఉద్యోగి యంపరాల వాసు తదితరులు ,పాల్గొన్నారు

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం




**చేబ్రోలు, జనవరి 31 (ప్రజాపాలన) :** రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం చేబ్రోలు మండలం లో కూడా విజయవంతంగా 97% పూర్తిచేశామని చేబ్రోలు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అబ్రహం లింకన్ తెలిపారు అయితే మొదటి పోలియో చుక్కలు స్థానిక తాసిల్దార్ ప్రభాకర్ చేతుల మీదగా వేయించా మని మండలంలో మొత్తం 28 సెంటర్ల గాను 112 మంది సిబ్బంది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పనిచేసి విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేశామని ఆయన తెలిపారు

# పిల్లల రక్షణకే పల్స్ పోలియో







**కారంపూడి, ప్రజాపాలన :** మండలం లో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఘనంగా జరిగింది ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సుబ్బారావు మాట్లాడుతూ పోలియో చుక్కల మూడు రోజుల కార్యక్రమంలో నూరు శాతం లక్ష్యం సాధించ వలెనని సూచించడమైనది పీహెచ్సీ పరిధిలో 3738 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు గాను 3549 మంది పిల్లలు పోలియో చుక్కలు పొంది 94 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జె ప్రసాద్ రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీ బాలునాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి బాల కిషోర్ నాయక్ మండల ఎస్సై గల్లా రవి కృష్ణ కారంపూడిహెల్త్ ఆఫీసర్ వి రామాంజనేయులు హెల్త్ సూపర్వైజర్ పట్టాభి టీ వెంకట్ రావు ఆరోగ్యమిత్ర ఎం శ్రీనివాసరావు వివిధ గ్రామాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సైకిల్ బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు





**చేబ్రోలు ప్రజా పాలన :** స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం కూరగాయల మార్కెట్ వద్ద సైకిల్ బైక్ ఢీకొని బైక్ పైన వెళ్తున్నా మా భూబి (70), చాలా రంగారావు( 55) అనే వ్యక్తులకు గాయాలయ్యాయి 108 వాహనంలో గుంటూరు జిజిహెచ్ తరలించి చికిత్స చేస్తున్నారు

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున బాణావతు జ్యోతి నామినేషన్ దాఖలు



**పెనుగంచిప్రోలు:, జనవరి 31 (ప్రజాపాలన) :** మండల ప రిధిలో అనిగండ్లపాడు పోలింగ్ సెంటర్ నందు అనిగం డ్లపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బాణావతు జోతి నామినేషన్ దాఖలు చేశారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పిడికిటి కోటేశ్వ రావు, కనకపుడి భాస్కర రావు, గంగురి ప్రసాద్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండ్యాల గ్రామంలో నామినేషన్ వేసిన అబ్దుల్ రహీం



**కంచికచర్ల, ప్రజాపాలన :** గ్రామ పంచాయతీలకు ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల చివరి రోజు ఆదివారం మండల పరిధిలోని పెండ్యాల గ్రామం 11 వ వార్డు కు యర్ర అబ్దుల్ రహీం నామినేషన్ దాఖలు చేశారు.వైసీపీ బల పరచిన అభ్యర్థిగా నామినేషన్ వేసిన అబ్దుల్ రహీం భారీ ఊరేగింపుగా ఓపెన్ టాప్ కారులో అభిమానులు వెంట రాగా తన నామినేషన్ ను వేశారు.ఈ సందర్భంగా రహీం విలేకరులతో మాట్లాడుతూ తాను విజయం సాధించాక ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటామన్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు.పారిశుధ్యం ,రక్షిత త్రాగు నీరు మురుగు కాల్వల నిర్మాణం చేస్తామన్నారు.అలాగే పచ్చదనం పారిశుధ్యం కోసం ప్రజల సహకారంతో పనులు చేపడుతామని పేర్కొన్నారు.

## అజరామరుడు రాజనీతిజ్ఞుడు సోమేపల్లి సాంబయ్య

### నియోజకవర్గ సమన్వయకర్త రాధాకృష్ణ



**చిలకలూరిపేట, జనవరి 31 (ప్రజాపాలన) :** రాజకీయ స్వార్థం లేని భవిష్యద్దర్శనం చేయడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు మాజీ శాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త యం రాధాకృష్ణ అన్నారు రైతులు వ్యవసాయ కూలీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వ్యవసాయ రంగ నిర్వహణ లో కీలక భూమిక పోషించే సాగునీటి ప్రాధాన్యత గుర్తించి చిట్టచివరి భూమికి సైతం నీరందించే ఎత్తి పోతల పథకానికి రూపకల్పన చేసి దేశంలోనే మొట్టమొదటి ఎత్తి పోతల పథకాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని గోపాళంవారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఘనత సోమేపల్లి సాంబయ్య గారిదేనని అన్నారు నియోజకవర్గం లో 250 ఎకరాల భూమిని పేదప్రజలకు నివేశన స్థల పట్టాల రూపంలో పంపిణీ చేసిన పేదప్రజల ఆశాజ్యోతి సాంబయ్య గార న్నారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని విశ్వసించి కాంగ్రెస్ పార్టీ నే సర్వస్వం గా భావించి అహరహం శ్రమించిన కాంగ్రెస్ యోధులు సోమేపల్లియని కాంగ్రెస్ పార్టీ విజయ సాధనే వారికి మనం అర్పించే ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేరెడ్డి శ్రీరామరెడ్డి జాష్ఠి నాగాంజనేయులు మద్దు మాల ప్రసన్నాంజనేయులు షేక్ నసీరుద్దీన్ చే రెడ్డి విజయభాస్కరరెడ్డి నందిగాం సాంబయ్య సూర్య నారాయణ రెడ్డి మర్రి భాస్కర రావు దార్ల రాజు షేక్ బాషా యడ్ల చంద్రయ్య అప్పాపురం శ్యాం సన్ కొండెపాగ ఐజయ్య కోవూరు రాజా పాముూరు హసన్ షేక్ ఖాజాబుడే షేక్ వలి షేక్ ఇమామ్ వలి షేక్ ఇస్మాయిల్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్స్ పోలియో విజయవంతం






**పొన్నూరు, ప్రజాపాలన :** పోలియో రహిత సమాజం కోసం పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం విజయవంతం గా జరిగింది.పొన్నూరు పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టార్గెట్ 5015 కు గాను 4778 చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని వైద్య అధికారి రత్నబాబు తెలిపారు.95.27 శాతం నమోదు జరిగిందని పేర్కొన్నారు.అలాగే మన్నవ పి హెచ్ సి పరిధిలో 1750 టార్గెట్ కు 1597 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి ఫహనీ్స లక్ష్మీ తెలిపారు.మొత్తంగా 91.25 శాతం పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.

## దూరప్రాంత భక్తులుకు అన్నదాన కార్యక్రమం



**పెనుగంచిప్రోలు, జనవరి 31 (ప్రజాపాలన) :** మండలంలోని అతి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి కళ్యాణం రోజున ప్రతి సంవత్సరం దీక్ష స్వాములు ఇ రుముడి సమర్పించి మునేరు అవతల తోటలలో అ న్నదాన కార్యక్రమం నిర్వహించే వారు, కానీ ఈ సం వత్సరం జరిగే కళ్యాణానికి దేవస్థానం వారు రిలీజ్ చేసిన వాల్ పోస్టర్ నందు దీక్ష స్వాములకు పులిహో ర పంపిణీ అని ముద్రించారు, అమ్మవారి దేవస్థానంనకు గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల నుంచి భక్తు లు వస్తూ ఉంటారు, దూరప్రాంత భక్తులు ఇబ్బంది పడకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని,ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి దీక్ష తీసుకునే ప్రతి స్వామి వద్ద నుంచి 50/- రూపాయలు టికె ట్ రూపంలోవసూలు చేస్తున్నారని, ఈ సంవత్సరం కూడా ఇలానే 50 రూపాయలు వసూలు చేసి ఇప్పు డు, అన్నదానం లేదు పులిహోర పంపిణి అనే ము ద్రించిన దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా అనిగండ్లపాడు గురు స్వామి ఆళ్ల మోహన్ రావు, దేవస్థానం వారు ఇప్పటికైనా ఈ విషయాన్ని గమనించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని భక్తులు కోరుకుంటున్నారులి

## ఘనంగా జరిగిన సోమేపల్లి సాంబయ్య వర్ధంతి కార్యక్రమం





**చిలకలూరిపేట. ప్రజాపాలన :** చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు రైతుల పాలిట పెన్నిధి లిఫ్ట్ ఇరిగేషన్ సృష్టికర్త స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య 20 వర్ధంతి కార్యక్రమం సందర్భంగా చిలకలూరిపేట పట్టణం బస్టాండ్ వద్ద గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ .

ఈ సందర్భంగా ముందుగా భాస్కర్ సెంటర్ లోని సోమేపల్లి సాంబయ్య మరియు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పార్టీ ఆఫీసులో సాంబయ్య చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించి తదుపరి డిక్షనరీని ఆవిష్కరించి ఆయన చేసి న సేవలను కొనియాడిన సోమేపల్లి వెంకట సుబ్బయ్య, మర్రి రాజశేఖర్, లావు శ్రీకృష్ణదేవరాయలు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింకన్ . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాభూ మెస్త్రీ, బైరా కృష్ణ , కెల్లంపల్లి సుందరరావు , బైర వెంకట కోటి , గాలిబ్ షా , వేజర్ల కోటేశ్వరరావు మరియు నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు సోమేపల్లి సాంబయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## బాణావతు సీత నామి నేషన్ దాఖలు



**పెనుగంచిప్రోలు, జనవరి 31 (ప్రజాపాలన) :** మండలం పరిధిలో అనిగండ్లపాడు పోలింగ్ సెంటర్ నందు అనిగండ్లపాడు గ్రామ పంచా యతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున బాణావతు సీత నామి నేషన్ దాఖలు చేశారు, ఈ కార్యక్రమంలో అత్తులూరి అచ్యుతరావు, పొందూరు చంద్రశేఖర్,పొందూరు వెం కటేశ్వరరావు మరియు కార్యకర్తలు నాయకులు పా ల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కృష్ణాజిల్లా కలెక్టర్ ఇంతియాజ్



**విజయవాడ , ప్రజాపాలన :** పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు . సుమారు 4 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తాం.5 లక్షల 20 వేల డోసులు వైద్య ఆరోగ్యశాఖ సిద్ధం చేసింది.జిల్లా వ్యాప్తంగా 2568 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశాం.3 రోజుల పాటు జరిగే టీకా కార్యక్రమంలో 10,978 మంది సిబ్బంది పాల్గొననున్నారు.రాష్ట్రంలో కృష్ణా జిల్లాను పల్స్ పోలియో రహిత జిల్లాగా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి అవసరం ఉంది అని అన్నారు .నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం కొనసాగుతుంది అని అన్నారు

## చిన్నారులకు పల్స్ పోలియోప్రారంభించిన తహశీల్దార్ షాకీర్ నిషా బేగం



**పెనుగంచిప్రోలు, జనవరి 31 (ప్రజాపాలన) :** మండలం పల్స్ పోలియో కార్యక్రమంలో , చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన పెనుగంచిప్రోలు మండలం తాసిల్దార్ షాకీర్ నిషా బేగం, ఎండిఓ బి.రాజు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక మండల పరిధిలోని కటారిపాలెం గ్రామ పొలాలలో రాత్రి సమయంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ సిబ్బందితో శనివారం రాత్రి రైడ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రైడ్ లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి రూ 40,810/- స్వాధీనం చేసుకున్నట్లు తెలియచేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు పాల్పడ వద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కొండమూది సర్పంచ్ అభ్యర్థిగా శివ శంకర్ నామినేషన్





**పొన్నూరు, ప్రజా పాలన :** కొండమూది సర్పంచ్ అభ్యర్థి గా బోయిన శివ శంకర్ ఆదివారం నామినేషన్ వేశారు. అలాగే తాళ్లపాలెం సర్పంచ్ గా చుండూరు వీరయ్య కొండమూ ది గ్రామ సచివాలయంలో నామినేషన్ వేయటం జరిగింది. వద్రాణం ప్రసాద రావు , ఆకుల వేంకటేశ్వరరావు గేరా సంజీవ్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోయిన అభిమానులు ,మిత్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేయాలి

### చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని ని కలసిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు



**చిలకలూరిపేట, ప్రజాపాలన :** జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో చిలకలూరిపేట శాసనసభ్యురాలు శ్రీమతి విడదల రజిని మా జర్నలిస్ట్ హక్కులను కాపాడాలని కోరుతూ నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) వినతిపత్రాన్ని అందచేసి సమస్యలపై చర్చించారు.. ఈ సందర్భంగా ఎన్.ఏ.ఆర్.ఏ జాతీయ అధ్యక్షులు సురేంద్ర బాబు మాట్లాడుతూ ముఖ్యంగా జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన అక్రిడిటేషన్ లపైబీచిలకలూరిపేట శాసనసభ్యురాలు శ్రీమతి విడదల రజిని తో సుదీర్ఘంగా చర్చించినట్టు తెలియజేసారు..

ఈ సందర్భంగా చిలకలూరిపేట శాసనసభ్యురాలు శ్రీమతి విడదల రజిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులం దరికి అక్రిడేషన్లు విషయంలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలియజేశారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర వ్యవస్థకు ఊపిరి వంటిది. అలాంటి పాత్రికేయ వృత్తిని ఊపిరి గా భావించి జర్నలిస్టులు తమ ప్రాణాలను,కుటుంబాలను సైతం పణంగా పెట్టి సమజాశ్రేయస్సు కొరకు నిరంతరం పోరాడుతూనే ఉంటారు.జర్నలిస్టులు ఆర్థికంగా, వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. అలాంటి వారి శ్రేయస్సు కొరకే "నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్" (ఎన్.ఏ.ఆర్.ఏ) నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ పోరాటంలో భాగంగా అందరి సహకారాన్ని తీసుకొని ఐకమత్యంగా జర్నలిస్టుల హక్కులను కాపాడుకుంటామని సురేంద్ర బాబు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చిలకలూరిపేట శాసనసభ్యురాలు శ్రీమతి విడదల రజిని కు జాతీయ అధ్యక్షులు సురేంద్ర బాబు కృతజ్ఞతలు తెలియ చేసారు.చిలకలూరిపేట శాసనసభ్యురాలు శ్రీమతి విడదల రజిని ని కలసిన వారిలో జాతీయ అధ్యక్షులు సురేంద్ర బాబు తో పాటు శ్రీనివాసులు, కొల్లయ్య, ప్రదీవ్, లోకేష్,గోపి,రాజు పాల్గొన్నారు.

# చివరిరోజు ముమ్మరంగా నామినేషన్లు







**పొన్నూరు, ప్రజాపాలన :** పంచాయతీ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు మండల పరిధిలోని 6 క్లస్టర్ లలో అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా ఉప్పరపాలెం క్లస్టర్ వద్ద కోలాహలం గా మారింది. వైసీపీ బలపర్చిన ఉప్పరపాలెం అభ్యర్థి ముద్ర బోయిన తిరుపతయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాటు పడుతానని చెప్పారు. దీర్ఘకాలంగా ఉన్న త్రాగు నీటి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు.నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానన్నారు.తెదేపా బలపరచిన ప్రెసిడెంట్ అభ్యర్థి ఖగ్గా వెంకట నర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం ,డ్రైనేజీలు ఏర్పాటు చేసి సూపరి పాలన అందిస్తామని చెప్పారు.వల్లభరావు పాలెం వైసీపీ బల పరచిన సర్పంచ్ అభ్యర్థి అత్తోట శ్రీదేవి మాట్లాడుతూ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. మూత బడిన మినరల్ వాటర్ ప్లాంట్ ను పునరుద్ధరణ చేస్తామన్నారు. అందరిని కలుపుకొని గ్రామాభివృద్ధికి పని చేస్తానని హామీ ఇచ్చారు.

# ఎస్ఇసిగా నిమ్మగడ్డ పదవీ కాలం పొడిగింపుపై న్యాయస్థానం ఆశ్రయించనున్నారా?

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్గా నిమ్మగడ్డ రమేష్కుమార్ పదవీకాలం పొడిగించనున్నారా? ఇందుకు ఆయన సన్నాహాల్లోకి దిగారా?..

విజయవాడ, ప్రజాపాలన: తమకు కొరకరాని కొయ్యలా మారిన ఆయన పదవీకాలం పొడిగించకుండా అడ్డుకునేందుకు జగన్ ప్రభుత్వం రకరకాల ప్రయత్నాలు చేపట్టిందా?.. అవుననే అంటున్నాయి విశ్వసనీయ వర్గాలు! 2016 ఏప్రిల్ ఒకటో తేదీన రాష్ట్ర ఎన్నికల కమిషనర్గా నిమ్మగడ్డ బాధ్యతలు స్వీకరించారు. నిబంధనల ప్రకారం ఆయన ఐదేళ్ల పాటు పదవిలో ఉండాలి. ఈ లెక్కన నిమ్మగడ్డ ఈ ఏడాది మార్చి 31న రిటైర్ అవుతారు. కానీ నిమ్మగడ్డ వ్యవహారం నచ్చని రాష్ట్ర ప్రభుత్వం మధ్యలోనే ఆయన్ను తొలగించి కనకరాజ్ను ఎన్ఇసిగా నియమించిన సంగతి తెలిసిందే. దీనిపై నిమ్మగడ్డ న్యాయపోరాటం చేసి తిరిగి రాష్ట్ర ఎన్నికల అధికారిగా నియమితులయ్యారు. అయితే ఆ న్యాయపోరాట సమయంలో రెండు నెలల పాటు నిమ్మగడ్డ పదవికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు ఈ రెండు నెలల కాలాన్ని తిరిగిపొందాలని నిమ్మగడ్డ భావిస్తున్నారు. తన సర్వీసును మార్చి 31తో ముగించకుండా మరో రెండు నెలల పాటు పొడిగించుకోవాలని చూస్తున్నారు. తన నిర్ణీత ఐదేళ్ల కాలపరిమితిలో రెండు నెలల కాలాన్ని కోల్పయాను కాబట్టి ఆ మేరకు తన సర్వీసును మరో రెండు నెలలు పొడిగించుకోవాలని నిమ్మగడ్డ భావిస్తున్నారు. ఈ మేరకు తన ప్రతిపాదనలను రాష్ట్ర గవర్నర్ను పంపనున్నారని సమాచారం. ఒక వేళ గవర్నర్ ద్వారా పనికాకుంటే కోర్టుకు వెళ్లి తన పదవీకాలాన్ని తెచ్చుకోవాలని భావిస్తున్నారు. అయితే నిమ్మగడ్డను పదవి నుంచి తీసేసిన ఆ రెండు నెలల కాలానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం జీతం చెల్లించింది. ఈ కారణంగా ఆయనకు పదవీకాలం పొడగింపు సాధ్యం కాదు అని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. వచ్చేనెల 21వ తేదీతో పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. వెంటనే ఈనెల 22వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు ఎస్ఇసి నిమ్మగడ్డ నోటిఫికేషన్ ఇస్తారని తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వానికి నిఘా వర్గాలు సమాచారాన్ని కూడా అందించినట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికలు ముగిసే లోపు జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇలా వరుసగా ఎన్నికలు జరగుతూ ఉన్నందున తనను పదవిని కొనసాగించాలనే వాదనను కూడా ఎన్ఇసి ముందుకు తీసుకురానున్నారు. ఈ వాదనను కూడా వినిపించి కోర్టు నుంచి పదవీకాలం పొడగింపు పొందాలని నిమ్మగడ్డ స్థిరంగా భావిస్తున్నట్లు ఊహాగానాలు . అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మార్చి 31 తర్వాత ఒక్కరోజు కూడా నిమ్మగడ్డ పదవిలో కొనసాగకుండా చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేయనుందని సమాచారం.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



వేటపాలెం, ప్రజాపాలన: నామినేషన్ల ప్రక్రియ ముగిసే సరికి సర్పంచ్ కోసం 9మంది వార్డ్ మెంబెర్ కోసం 75మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి చంద్రశేఖరరావు విలేఖరులకు తెలిపారు. చివరి రోజైన ఆదివారం నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది. వేటపాలెం మండల పరిధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పంచాయతీ రామన్నపేట కావడంతో ఉత్కంఠగా నామినేషన్ల ప్రక్రియ సాగింది. దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, ఉపసంహరించుకోవడానికి ఫిబ్రవరి 3 వరకు అవకాశం ఉందని, అనంతరం తుది జాబితా విడుదల, ఫిబ్రవరి 5న సింబల్ కేటాయించడం జరుగుతుంది, ఫిబ్రవరి 9న ఎన్నికల నిర్వహిస్తారన్నారు.

# దేవుని రక్షణ ప్రణాళికలో మరియ తల్లి పాత్ర గొప్పది

–బిషప్ జోసెఫ్ రాజారావు

### వైభవంగా పునీత మదర్ థెరిస్సా నూతన విగ్రహ ఆవిష్కరణ



**విజయవాడ, ప్రజాపాలన :** బిషప్ జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 9 , 10, 11 తేదీల్లో ముదు రోజుల పాటు గుణదల మేరీ మాత ఉత్సవాలు జరుపుతున్నాం.9 రోజుల పాటు కొండ పై మారియమాత స్వరూపం వద్ద నవదిన ప్రార్థనలు నిర్వహిస్తాం.మరియామాత స్త్రీలందరిలో ధన్యురాలు. 9 దశాబ్దాల కు పైగా గుణదల మాత భక్తులను చల్లగా చూస్తుంది.భక్తులు సమక్షంలో జెండాను వేగరవేశం.గుణదల నిర్వహ కమిటీ అన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం 10 లక్షల వరకు వస్తారు. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ మంది రావచ్చు.అందరిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం వారు సూచనలు పాటిస్తూ భక్తులను ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తున్నాం మెన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ మరియమ్మ ను స్మరించుకుని ఈ రోజు నుంచి నవదిన ప్రార్ధనలు జరుగుతున్నాయి.ఆరోగ్య మాత గా అమ్మ ను కొలుస్తారు.కోవిడ్ వల్ల కొంచం తక్కువగా వచ్చారు.కానీ ఇప్పుడు ఎక్కువగానే వస్తారని అంచనా వేస్తున్నాం.ప్రభుత్వం వారి యొక్క కోవిడ్ నియమాలను పాటిస్తునం.ప్రజలందరి పైన అమ్మ ఆశీస్సులు ఉండాలి.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**గుడివాడ, ప్రజాపాలన:** మార్కెట్ రోడ్డు సమీపంలో అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి దుర్మరణం ,వివరాలు తెలియాల్సి ఉంది. గుడివాడ పట్టణ 1టౌన్ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్స్ పోలియో నిర్వహణ



**వేటపాలెం, ప్రజాపాలన:** మండల పరిధిలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో బూత్ లను నిర్వహించడం జరిగింది. నాయునిపల్లి 3వ సచివాలయంలోని ఎంపీపీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్ మిగిలిన బూత్ లలో ఏఎన్ఎం లు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు విధులు నిర్వహించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో చుక్కలు వేయిద్దాం అంగవైకల్యాన్నీ నివారిద్దాం అనే నినాదాలతో జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఏ పద్మావతి, కె బేబీ సుసన్న, అంగన్వాడీ కార్యకర్త నాగేశ్వరమ్మ, ఆశావర్కర్ పి శారద తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు నుంచి రామభక్తుల శోభాయాత్ర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రజా పాలన :అయోధ్యలో రామమందిర నిర్మాణం జరుగుతున్న సందర్భంగా, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జులురూపాడు ఖండ ఆద్వర్యంలో, రామమందిర నిర్మాణం లో భక్తులు అందరూ భాగస్వాములు కావాలని చెప్పి నిధి సమర్పణ లో పాల్గొనాలని జూలూరుపాడు నుంచి రామ భక్తులు భారీ శోభయాత్ర లో పాల్గొన్నారు రామ భక్తులు జూలూరుపాడు రామాలయం నుంచి పాదయాత్రగా వెంగన్నపాలెం గ్రామం మీదిగ సాయిబాబా టెంపుల్ వరకు మరలా అక్కడి నుంచి జూలూరుపాడు రామాలయం వరకు పాదయాత్ర చేసినారు, శివాత్మ నందగిరి స్వామి జూలూరుపాడు రామాలయంలో పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు.

ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ జన్మభూమి మందిర నిర్మాణం-జాతీయ స్వాభిమాన పున:ప్రతిష్ట జరుగుతున్నది కావున భక్తులందరూ కూడా ఈ ఆలయంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ కార్యవాహ చేకూరి రామచంద్ర





రావు, శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జిల్లా సంయోజక్ వల్లభనేని నాగేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) బిజెపి రాష్ట్ర నాయకులు చిలుకూరి రమేష్, జూలూరుపాడు ఖండ నిధి ప్రముఖ చొప్పకట్ల చంద్రశేఖర్, శ్రీ రాములు, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, మదినేని సతీష్, విశ్వవిందు పరిషత్ ప్రచారకులు లక్ష్మయ్య, వెంటేశ్వర్లు, జూలూరుపాడు ఎంపిటిసి పెండ్యాల రాజశేఖర్, జూలురుపాడు రామాలయ కమిటీ సభ్యులు సాయిని కృష్ణార్జున రావు అనుమాల రాధాకృష్ణ ,అశోక్, తాలురి లక్ష్మయ్య సాయిని రామారావు, మహంకాళి కృష్ణ ,శివ ,మరయు రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యావాలంటీర్ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**-వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షులు పూనెం అరెంద్రశేఖర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, జనవరి 31, ప్రజాపాలన: విద్యా వాలంటీర్లు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని విద్యా వాలంటీర్లు సంఘం మండల అధ్యక్షులు పూనెం అరెంద్రశేఖర్ డిమాండ్ చేశారు ఈ విషయమై ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు విద్య వాలంటరీ లకు వేతనాలు చెల్లించకపోవడం కారణంగా ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి విద్యావలంటీర్లను రెన్యువల్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యావాలంటీర్ల సంఘం మండల ఉపాధ్యక్షులు జనార్దన్, క్రిష్ణ, చంద్రయ్య, సుందర్రావు, శేఖర్, మోహన్ రావు,అనిల్, మణెమ్మ, క్రిష్ణవేణి, వెంకటమ్మ, యశోద, చంద్రకళ, శాలిని తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో సిటీన్యూరో మల్టిస్పెషలిటీ హాస్పిటల్ ప్రారంభం



జగిత్యాల, జనవరి 31 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణంలో నూతనంగా సిటిన్యూరో మల్టిస్పెషలిటీ హాస్పిటల్ ను సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ బాధినేని రాజేందర్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి



గొల్లపల్లి, జనవరి31(ప్రజాపాలన): గొల్లపల్లి మండలకేంద్రంలో? సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కు విచ్చేసి ...మెయిన్ రోడ్ నుండి మెడల్ స్కూల్ వరకు సీసీ రోడ్డు కు రూ 14 లక్షలు మంజూరు, గొల్లపల్లి గ్రామములోని గంగపుత్ర సంఘం కు రూ 3.68 లక్షలు మంజూరు, బెస్తపల్లి నుండి హనుమాన్ గుడి వరకు ఫర్మేషన్ రోడ్డుకు రూ 5.00 లక్షలు ,రజకవాడ లో సీసీ రోడ్డుకు రూ 5 .00 లక్షలు.అనంతరం వైశ్య సంఘం నూతన పాలకవర్గం అధ్యక్షులు ఆనంతుల భుమయ్య, చాడ వెంకట రమణ, ప్రమాణస్వీకారంకు విచ్చేసిన సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆర్యవైశ్య పాలకవర్గం సబ్యులను అభినందించారు. ఎంపీపీ నక్క శంకర్,జడ్పీటీసీ జలందర్,వైఎస్ ఎంపీపీ అవులసత్యం, ప్యాక్స్ చైర్మన్ లు రాజసుమనురావు,గందే వెంకట మాధవరావు,మంత్రి వేణు, ముస్కు లింగా రెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి టీ ఆర్ ఎస్,పార్టీ శ్రేణులు,వైశ్యసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల ప్రజా పాలన :ములకలపల్లి మండలం పరిధిలో గల ములకలపల్లి మెయిన్ సెంటర్ లో పల్స్ పోలియో ఈ కార్యక్రమం ములకలపల్లి సర్పంచ్ బిబినెని భద్రం చేతుల మీదగా ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్, అంగనవాడి టీచర్ , సర్పంచ్ బిబినేని భద్రం ,ఉప సర్పంచ్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ,జడ్పీటీసీ



బీరుపూర్, జనవరి 31 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రలోని ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మారమేష్ కొల్వాయి గ్రామంలో వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు మంగేల గ్రామాల్లో ప్రారంభించారు. బీరుపూర్ రేకులపల్లి నర్సింహులపల్లి మంగేల చర్లపల్లి రంగసాగర్ తుంగూర్ కండ్లపల్లి కమ్మునూర్ తాళ్లధర్మారం తదితర గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు ఘర్షకుర్తి శిల్పరమేష్ ఎలుగందుల లక్ష్మీ సుంచు శారద రిక్కల ప్రభాకర్ పర్వతం రమేష్ గుడిసె శ్రీమతి ఆడెపు మల్లీశ్వరి అజ్మీరా ప్రభాకర్ బోడ స్వప్న మేసు ఏసుదాసు మహిపాల్ రెడ్డి నారపాక రమ చిక్రం సుగుణ రంగు లక్ష్మణ్ ఎడ్ల సృజన బందేల మరియా సిపతి రమేష్ చిక్రం రవీందర్ ఆసునూరి బిమక్క ఫోలియో చుక్కలు ప్రారంభించారు. వైద్య సిబ్బంది ఆశలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం



మదిర, జనవరి 31, ప్రజాపాలన :మాటూరు పేట వీహెచ్చీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో లో మాటూరు పేట పిహెచ్సి పరిధిలోని 23 పల్స్ పోలియో%ఎశీశ్రీష్ట్రం%,2 ట్రాన్సిట్%ఎశీశ్రీష్ట్రం% ద్వారా 0-5%ఎతీం% పిల్లలకు %ఎశీజఱఎ% నిబంధనలు పాటిస్తూ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగింది సిరిపురం ఆత్మకూరు ఆతుకూరు మల్లవరం నిదానపురం మాటూరు పేట గ్రామాలలోని మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీల పిల్లలకు ఇటుక బట్టీల్లో పనిచేసే వారి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %ఎష్త్రశీ% సుభాషిని గారు, ఆరోగ్య పర్యవేక్షకులు భాస్కర్ రావు రూట్ ఆఫీ నర్స్ మరియా రాణి లక్ష్మీనారాయణ ఆరోగ్యమిత్ర రాఘవేంద్ర ,%ఱజూ%కిరణ్, అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు వైద్యాధికారి మాట్లాడుతూ ఈరోజు95.3% లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలియపరుస్తూ రేపు ఎల్లుండి గృహ సందర్శన ద్వారా పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలియపరచి నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరి:కలెక్టర్ రవి,ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, జనవరి 31 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ ప్రైమరీ హెల్త్ సెంటర్లో జిల్లా కలెక్టర్ రవి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ కల్లెపల్లి దుర్గయ్య ఆనంద్ రావు దుమాల రాజ్ కుమార్ మోహన్ కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మేడి అనూష వినోద్ కుమార్ చేతుల మీదుగా గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం



మల్లాపూర్, జనవరి 31 ( ప్రజాపాలన ) : మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో పోలియో రహిత రాష్ట్రం లక్ష్యంగా ప్రతి ఐదు సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలకు రాష్ట్ర వ్యాప్తంగా అలాగే మన గ్రామంలో కూడ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలని తెలుపుతూ పల్స్ పోలియో చుక్కలు సర్పంచ్ మేడి అనూష వినోద్ కుమార్ ఏ ఎన్ ఎం భాగ్య సిస్టర్ ఆశ వర్కర్లు చేతుల మీదగా గ్రామంలో పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లయ అనిల్, వార్డు మెంబర్లు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు, టీచర్లు, వివో శివకుమార్, గ్రామ ఏ ఎన్ ఎం లు పాల్గొనడం జరిగింది.

# పల్స్ పోలియో ప్రారంభించిన జడ్పిటిసి



జన్నారం జనవరి 31 ప్రజా పాలన :పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ చిన్నారి కి పోలియో చుక్కలు వేసి ఆదివారం ప్రారంభించారు. మండలంలో పల్స్ పోలియో విజయవంతం చేయడంకోసం మండల అదికారు లు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ లలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఆయా గ్రామాల్లో ని అంగనవాడి సెంటర్ లలో , పాఠశాలలు , గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలియో చుక్కలు వేశారు. పల్స్ పోలియో మొదటి రోజు 40సెంటర్ లలో 140 మంది సిబ్బంది పాల్గొనగా దాదాపు 95% పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనివార్య కారణాల రీత్యా పోలియో చుక్కలు వేసుకోలేని వారి కోసం సోమ , మంగళవారం లో సిబ్బంది ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సునీత తెలిపారు.

## పల్స్ పోలియో చుక్కలు వేసిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల అర్బన్/రూరల్, జనవరి 31 (ప్రజాపాలన):జగిత్యాల రురల్ మండలం వెల్దుర్తి గ్రామంలో మరియు అర్బన్ మండలం తిప్పనపేట్ గ్రామంలో పల్స్ పోలియో చుక్కలను ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలను వేసిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ . ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ జైపాల్ రెడ్డి అర్బన్ వైస్ ఎంపీపీ ములసపు లక్ష్మీ సర్పంచులు బుర్ర ప్రవీణ్ రౌతు జయ ఉప సర్పంచ్ బుచ్చన్న వార్డ్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ దూదేకుల సంఘం నూతన కమిటి ఎన్నిక

క్యాతన్ పల్లి, జనవరి31, ప్రజాపాలన :పురపాలక సంఘం రామకృష్ణాపూర్ పట్టణంలోని ముస్లిం నూర్బాషా దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం నూతన కమిటిని ఆదివారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి జాఫర్, జిల్లా ఇన్చార్జ ఎండి సలామొద్దీన్స్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కమిటీ లో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడిగా ఎండి ఇబ్రహీం, ఉపాధ్యక్షుడు ఎండి ఖాజాభాయ్, ప్రధానకార్యదర్శి సౌఖత్ అలీ, సహాయ కార్యదర్శి షాబుద్దీన్, కోషాధికారి ఖాజామైనొద్దీన్ కమిటీ సభ్యులు ఫారుక్ అబ్దుల్లా, ఛాంద్ ముక్తర్, మహబూబ్ అలీ, రఫీ, అక్బర్, హుస్సేన్ పీర్ మహ్మద్దను ఎన్నుకున్నారు.



# డిడిఎన్ అర్చక రథ యాత్రను జయప్రదం చేయండి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి31(ప్రజాపాలన): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్న దీప, ధూప, నైవేద్యం, అర్చకుల సమస్యలను పరిష్కరించాలని, లోక కల్యాణార్థం కోసం చేపడుతున్న అర్చక రథ యాత్రను విజయవంతం చేయాలని సంఘం డిడిఎన్ జిల్లా అధ్యక్షులు ఒజ్జెల నరేష్ శర్మ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ లో గల కేశవ నాథ స్వామి ఆలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రథ యాత్రకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీప, రూపం, నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ సారథ్యంలో ఈ నెల ఆరవ తేదీ నుండి 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నుండి, కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు,11 రోజులు, రథయాత్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో నిర్వహించే చండీ యాగం, పూర్ణాహుతి, కార్యక్రమంలో జిల్లాలోని అర్చకులు తప్పకుండా అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ అర్చకులు మురళీధర్, అభయ్ ఆచార్య, విజయ్ కుమార్ శర్మ, వారణాసి శ్రీనివాస్ శర్మ, తిరుపతి చారి, శ్రీధర్, ఆనంత్ శర్మ, మసాదే రాం చందర్ శర్మలు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండలంలో పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ, జడ్పీటీసీ




సారంగాపూర్, జనవరి 31 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి పల్స్ పోలియో చుక్కలను చిన్నారుల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి ఎంపీటీసీలు ప్రసన్నమాల జోగినపల్లి సుధాకర్ రావు సురేందర్ కొండ్ర రాంచందర్ రెడ్డి వివిధ గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు వైద్య సిబ్బంది ఆశలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఇంజనీర్ అవ్వుదామనుకున్నా.. స్టార్ హీరోయిన్



డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాను చాలా మంది చెబుతుంటారు. అయితే.. తాను మాత్రం భావి భారతాన్ని 'నిర్మించే' ఇంజనీర్ ను కావాలనుకున్నాను అంటోంది బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె.. తన సినీరంగం ఎంట్రీ గురించి కూడా వెల్లడించింది. లేటెస్ట్ గా విడుదలైన 'వైట్ టైగర్' సినిమాతో మరో సూపర్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా. ఇటు బాలీవుడ్?లోనే కాకుండా.. హాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా వరుస ఆఫర్లను అందుకుంటూ.. సక్సెస్ జోరు కంటిన్యూ చేస్తోంది. అంతేకాదు.. గ్లోబల్ స్టార్? రేసులో దూసుకుపోతుంది బ్యూటీ. తాజాగా.. ఓ ఇంగ్లీష్ పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది ప్రియాంక. 2000 సంవత్సరం నిర్వహించిన అందాల పోటీలో పాల్గొని గెలిచి కిరీటాన్ని సొంతం చేసుకున్నానని చెప్పింది ప్రియాక. అదే సమయంలో బాలీవుడ్ నుంచి చాలా సినిమా అవకాశాలు వచ్చాయని తెలిపింది. అయితే.. అప్పటికీ సినిమాల గురించి తనకు పెద్దగా తెలియదని చెప్పింది. ఈ క్రమంలోనే తన అడుగులు సినీరంగం వైపు నడిచాయని తెలిపింది బ్యూటీ. నటనకు సంబంధించిన విషయాలన్నింటినీ షూటింగ్ జరుగుతుండగానే నేర్చుకున్నానని చెప్పుకొచ్చింది. అలా సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించిన తానున అక్కడే ఉండిపోయానని చెప్పింది ప్రియాంక. తనకు ఈ పరిశ్రమ సెట్ అయిందని తెలిపింది. అయితే.. మొదట్లో తాను ఇంజనీర్ కావాలనుకున్నానని తెలిపింది. కానీ.. అనుకోకుండా మొదలైన ఈ సినీ జర్నీ అలా కంటిన్యూ అవుతోందని చెప్పుకొచ్చింది ప్రియాంక. ఇక లాక్ డౌన్ తర్వాత షూటింగ్ లో పాల్గొనడం ఎలా అనిపిస్తోందన్న ప్రశ్నకు స్పందిస్తూ.. లాక్ డౌన్ నిబంధనలు పాటిస్తూ చిత్రీకరణలో పాల్గొంటున్నాను. అయినప్పటికీ.. సెట్‌లో అంత సేఫ్ గా అనిపించట్లేదని చెప్పుకొచ్చింది ప్రియాంక.

## వైల్డ్ డాగ్ ఎంట్రీ ఎప్పుడు..? నాగ్ ఎటుపోయాడు?




థియేటర్లు తెరుచుకున్న తర్వాత ఒకే ఒక చిత్రంతో మొదలైన టాలీవుడ్ జర్నీ.. సంక్రాంతి తర్వాత వేగం పుంజుకుంది. ఇక రాబోయే రోజుల్లో సూపర్ ఫాస్ట్ గా పరుగులు పెట్టబోతోంది. తాజాగా ప్రకటించిన సినిమాల రిలీజులే ఇందుకు నిదర్శనం. పెద్ద సినిమాలన్నీ వరుసబెట్టి రిలీజ్ డేట్లు ప్రకటిస్తున్నాయి. అన్ని సినిమాల గురించీ చర్చ నడుస్తోంది. సీనియర్ హీరోలైన మెగాస్టార్ చిరంజీవి విక్టరీ వెంకటేష్ కొత్త సినిమాలు 'ఆచార్య' 'నారప్ప' రిలీజ్ డేట్లను శుక్రవారమే ప్రకటించారు మేకర్స్. ఈ రెండు సినిమాలు కూడా ఒక్క రోజు వ్యవధిలోనే బాక్సాఫీస్ పోరుకు సై అంటున్నాయి. దీంతో.. ఈ విషయమై ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మరోవైపు హీరో బాలయ్య.. బోయపాటి శ్రీను దర్శకత్వంలో నటిస్తున్న సినిమా కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. లాక్ డౌన్ బ్రేక్ తర్వాత ఆలస్యంగా మొదలైన చిత్రీకరణ.. ప్రస్తుతం విరామం లేకుండా సాగుతోంది. సాధ్యమైనంత వేగంగా టాకీ పార్ట్ పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది యూనిట్. కుదిరితే మే నెలలోనే రిలీజ్ చేసేయాలని భావిస్తోంది. ఇలా పెద్ద హీరోల సినిమాలతో పాటు.. మిగిలిన హీరోలు కూడా తాము ఎప్పుడు వస్తున్నామో ప్రకటించేశారు. చిత్రీకరణ దశలో ఉన్నవాటి గురించి అప్డేట్స్ వస్తున్నాయి. ఇలా.. మిగిలిన హీరోలంతా వార్తల్లో ఉంటున్నప్పటికీ.. నాగ్ మాత్రం ఎక్కడా కనిపించట్లేదు. చాలా రోజుల నుంచి నాగార్జున వార్తల్లో ఉండట్లేదు. ఆయన సినిమాల గురించి చర్చే లేదు. నాగ్ అప్ కమింగ్ మూవీ 'వైల్డ్ డాగ్'. దీని షూటింగ్ రెండు నెలల కిందటే పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కూడా దగ్గర పడే ఉంటుంది. థియేటర్లు పున:ప్రారంభం అయినప్పటికీ.. ముందే చేసుకున్న డీల్ వల్ల ఈ చిత్రాన్ని నెట్ ఫ్లిక్స్లో రిలీజ్ చేయాలని నిర్ణయించినట్లు వార్తలొచ్చాయి. రిపబ్లిక్ డే నాటికే ప్రీమియర్స్ అని చెప్పారు. కానీ.. జరగలేదు. నెట్ ఫ్లిక్స్ నుంచి కూడా ఈ సినిమాకు సంబంధించి అప్డేట్ లేదు. ఇటు మేకర్స్ నుంచి కూడా సమాచారం లేదు. సినిమా టీజర్ ట్రైలర్ రిలీజ్.. ఇలా దేని గురించి కూడా అధికారికంగా ప్రకటించట్లేదు. ఈ పరిస్థితి నాగ్ అభిమానులను వేధిస్తోంది. ఇతర హీరోల సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్లతో వారి ఫ్యాన్స్ సంబరాల్లో ఉంటే.. వారు మాత్రం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి. ఈ సినిమా గురించే కాకుండా.. రాబోయే సినిమాల గురించి కూడా సమాచారం లేదు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో చేయాల్సిన సినిమా గురించి కానీ 'బంగార్రాజు' గురించి కానీ నాగ్ ఏమీ స్పందించట్లేదు. దీంతో అభిమానుల ఆవేదన రెట్టింపవుతోంది. మరి ఇకనైనా నాగ్ స్పందిస్తాడో?

## అక్కినేని అఖిల్ ప్లానింగ్ పై విమర్శలు..!?



నటవారసుడు అఖిల్ అక్కినేని కెరీర్ ప్లానింగ్ లో ఎక్కడుంది లోపం? వరుసగా మూడు ఫ్లాప్ లు అతడిని ఉక్కిరి బిక్కిరి చేశాయి. అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా సత్తా చాటేందుకు నాలుగో సినిమా కోసం ఎంతో హార్డ్ వర్క్ చేస్తున్నాడు. ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ కోసం కఠోరంగానే శ్రమిస్తున్నాడు. అయితే ఈ మూవీ రిలీజ్ తేదీ ఎపుడు? అన్నదానికి ఇప్పటి వరకూ సరైన క్లారిటీ లేకపోవడం అక్కినేని అభిమానుల్లో ఆందోళనకు కారణమవుతోంది. అఖిల్ చెత్త ప్లానింగ్!! అన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ అగ్ర హీరో నాగార్జున ఒక నిర్మాతగా ఎంతో తెలివైన ప్లానర్ అయ్యి ఉండీ ఇలా చేస్తున్నారేమిటి? అన్న ఆందోళన అభిమానుల్లో నెలకొంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ కంటే చాలా ఆలస్యంగా మొదలైన ఎన్నో సినిమాల రిలీజ్ తేదీలపై క్లారిటీ ఇచ్చేస్తుంటే ఎందుకని అక్కినేని ఫ్యామిలీ హీరో ఇంకా వెయిటింగ్? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లాక్ డౌన్ క్రైసిస్ ముగిసింది. ఇప్పుడు థియేటర్లకు వందశాతం ఆక్యుపెన్సీకి అనుమతులొచ్చేశాయ్. ఇంకా ఎందుకని బ్యాచిలర్ రిలీజ్ ఆలస్యం? అన్న ప్రశ్న పదే పదే వినిపిస్తోంది. మరి దీనికి అఖిల్ టీమ్ నుంచి సరైన సమాధానం ఉంటుందా? అన్నది వేచి చూడాలి. ఇంతకీ ఈ సమ్మర్ లో అఖిల్ ట్రీట్ ఉంటుందా ఉండదా?

## మత్తుగా గమ్మత్తుగా ప్రేమికుల ప్రణయం జల జల జల..!




గందరగోళం గజిబిజి సంగీతానికి కాలం చెల్లింది. అనవసరంగా సంగీత హోరులో పదాలు కొట్టుకు పోతే వినేందుకు నేటి అభిరుచి తెలిసిన జనానికి మనసొప్పడం లేదు. అందుకు తగ్గట్టే నేటితరం దర్శకనిర్మాతలు కూడా ఆచితూచి లిరిసిస్టుల్ని ఎంపిక చేసుకుని ముం దే సంగీత దర్శకుల కు సూచనలి చ్చేస్తున్నట్టే కనిపిస్తోంది. ఇటీవల గత కొంతకాలంగా తెలుగు సినిమా పాట మారుతున్న తీరు హర్షణీయం. నవతరం పాటల రచయితలు మ్యాజికల్ వర్డింగ్స్ తో మ్యాజిక్ చేస్తుంటే సీనియర్ సంగీత దర్శకులు ట్యూన్‌ని కాస్త వినసొంపుగా వినిపించేందుకు పాకులాడుతున్నారు. ముఖ్యంగా వైష్ణవ్ తేజ్ - కృతి జంటగా నటించిన ఉప్పెన పాటల్లో ఇది ప్రతిబింబించింది.. లిరిక్ ప్రతిధ్వనించి ఆహ్లాదాన్ని పంచింది. తాజాగా జల జల జల జలపాతం నువ్వు.. సెల సెల సెల సెలయేరును నేను.. సల సల సల తాకితు నువ్వు..! లిరికల్ పాటను రిలీజ్ చేశారు. ఈ పాటలో మ్యాజికల్ వర్డింగ్ తో శ్రీమణి వినసొంపైన లిరిక్ ని అందించగా.. దానికి అంతే సింపుల్ గా క్యాచీగా ట్యూన్ ని కట్టారు దేవీశ్రీ ప్రసాద్. అనవసర గజిబిజి గందరగోళం లేదెక్కడా. ఈ సినిమా పాటలు ఏ కోణంలో చూసినా ఉప్పెన బ్రాండ్ ఇమేజ్ ని పెంచుతున్నాయే కానీ తుంచడం లేదని అర్థమవుతోంది. పాటలో డెప్త్ కి తగ్గట్టే సముద్రపు అలలపైనా ఈ ప్రణయ గీతాన్ని చిత్రీకరించారు. ఒక అందమైన కవితను ప్రేమజంట ప్రణయ కావ్యాన్ని రచించడంలో శ్రీమణి ప్రతిసారీ మ్యాజిక్ చేస్తూనే ఉన్నారు. ఆకాశమంత ప్రణయం.. చుక్కలాంటి హృదయం అంటూ చక్కని పదాల్ని ఉపయోగించారు. అతి శయోక్తి లేని అందమైన వచన కవిత్వాన్ని అందించారనే చెప్పాలి. ఇక ట్యూన్ ని కొత్తగా ఉంచే కంటే మత్తుగా ఉంచేందుకే ప్రయత్నించా రు దేవీశ్రీ. జస్ ప్రీత్ - శ్రేయా ఘోషల్ గానం అంతే ప్లెజెంట్ గా మైమరిపించింది. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించగా బుచ్చిబాబు సన దర్శకత్వం వహించారు. సుకుమార్ రైటింగ్స్ స్టోరీని అందించింది. ఫిబ్రవరి 12న సినిమా రిలీజ్ కానుంది.

## నటవారసురాలి ఫోన్ లో టాప్ సీక్రెట్ సంథింగ్ సంథింగ్




సంథింగ్ సంథింగ్ ఏదైనా లేనిదే స్టార్ కిడ్స్ ఫోన్ వ్యవహారం ఉండదు. ప్రస్తుతం జాన్వి కపూర్ స్మార్ట్ ఫోన్ హెూమ్ స్క్రీన్ వాల్ పేపర్ హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఆ వాల్ పేపర్ లో ఏం ఉంది? అన్నది పరిశీలిస్తే.. తన చిన్ననాటి జ్ఞాపకం అది. ఎన్నటికీ మరపురాని తన తల్లి శ్రీదేవి ఒడిలో కూర్చుని లాలనగా చూస్తున్న క్యూట్ ఫోటో అది. శ్రీదేవి బంగారు వర్ణం చీర ధరించి ఎంతో అందంగా కనిపిస్తుంటే.. జాన్వి చాలా లవ్ లీగా పట్టు వస్త్రాల్లో కనబడుతోంది. శ్రీదేవి ఫోటోతో జాన్వి ఫోన్ స్క్రీన్ ఆశ్చర్యం కలిగించకపోయినా తన తల్లిని ఎంతగా ఆరాధిస్తుందో ఎంతగా మిస్ అవుతుందో ఈ ఫోటో చెప్పకనే చెబుతోంది. అతిలోక సుందరి శ్రీదేవి అంతర్ధానమై దాదాపు మూడేళ్ళు అయింది. దుబాయ్ ట్రాజిక్ ఘటనను ఇంకా ఆమె అభిమానులు మరువనే లేదు. ఇక జాన్వీని మామ్ ఎలా చూడాలనుకున్నారో ఆ స్థాయి స్టార్ గా ఎదిగేస్తోంది. గుంజన్ సక్సేనా సక్సెస్ తర్వాత ప్రస్తుతం వరుస చిత్రాలతో జాన్వీ బిజీగా ఉంది. దోస్తానా 2.. తక్త్ సహా పలు చిత్రాల్లో నటిస్తోంది. 'గుడ్ లక్ జెర్రీ' చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా పూర్తవుతోంది.

## పూతరేకులాంటి పిల్లకు పెరుగుతున్న డిమాండ్!



ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రియాంక అరుళ్ మోహన్ పేరే వినిపిస్తోంది. లేత తమలపాకులా .. అప్పుడే చుట్టిన పూతరేకులా కనిపించే ఈ అమ్మాయి గురించే కుర్రాళ్లంతా మాట్లాడుకుంటున్నారు. అందంగా చేసిన గంధం బొమ్మలాంటి ఈ అమ్మాయికి యూత్ లో క్రేజ్ పెరిగిపోతోంది. అందుకు తగినట్టుగానే తెలుగుతో పాటు తమిళ .. మలయాళ భాషల్లోను డిమాండ్ పెరిగిపోతోంది. కొత్త హీరోలు మాత్రమే కాదు స్టార్ హీరోలు కూడా ఈ అమ్మాయినే తమ ప్రాజెక్టులకు సెట్ చేయమని దర్శక నిర్మాతలకు సిఫార్స్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఓ కన్నడ సినిమాతో తన కెరియర్ ను మొదలెట్టిన ప్రియాంకా అరుళ్ మోహన్ 'నానీస్ గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఏడుమల్లెలెత్తు ఈ సుకుమారి ఎవరబ్బా అనుకుని తెలుగు కుర్రాళ్లు ఆమె రూపాన్ని కళ్లలోనే దాచేసుకున్నారు. ఆ తరువాత ఆమె శర్వానంద్ జోడీగా చేసిన 'శ్రీకారం' మార్చి 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తరువాత నెలలో శివకార్తికేయన్ సరసన ఆమె చేసిన తమిళ సినిమా 'డాక్టర్' కూడా రిలీజ్ కానుంది. ఈ రెండు సినిమాల కోసం ఆమె అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏకంగా ఈ అమ్మాయి సూర్య సరసన ఛాన్స్ కొట్టేసింది. సన్ పిక్చర్స్ బ్యానర్ పై .. పాండిరాజ్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. వచ్చేనెలలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ధనుశ్ కూడా తన తదుపరి సినిమాలో ఈ పిల్లను హీరోయిన్ గా పెట్టుకోవాలని చూస్తున్నాడనీ ఆ దిశగా సంప్రదింపులు కూడా మొదలయ్యాయని చెబుతున్నారు. ఇక మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ తదుపరి సినిమా హీరోయిన్ కూడా ఈ పిల్లనే అంటున్నారు. అటువైపు నుంచి కూడా అమ్మడికి వచ్చింది భారీ ఆఫరేనట. కళ్లతో ఎక్కువసేపు చూస్తేనే కందిపోయేట్టుగా ఉండే ఈ అమ్మాయికి డిమాండ్ పెరిగిపోతోందన్న మాట.

## సన్నీ ఈత కొలనులో దిగితే జింతాత జింతాతే!



బికినీలు వేయడంలో.. టూపీస్ లతో అట్టుడికించడంలో సిన్నమ్మ స్టైలే వేరు. ఇండస్ట్రీలో ఎందరు రాజ్యమేలినా కానీ.. సన్నీ బరిలో దిగితే ఆ సైనమాయే వేరు సుమీ. అయినా అలా స్విమ్ సూట్ వేసి ఈత కొలనులో దిగితేనా.. ఆపై ఇక జింతాత జింతాతే! సన్నీ రంగంలోకి దూకితే శివతాండవమే. ఈతలోనే యోగభంగిమలతో మెంటలెక్కాలి. కొలనులో అలల తరంగాలు తీరాన్ని సునామీ స్పీడ్ తో తాకాలి. ఇక్కడ సన్నివేశం చూస్తుంటే కొలనంతా ఒకటే అగ్ని పర్వతం పేలినట్టు అలజడితో కనిపిస్తోంది. అంత అలజడిలోనూ ఎనక ఈత ఎలా కొట్టాలో స్పెషల్ క్లాస్ తీస్కుంటున్నట్టే కనిపిస్తోంది. సన్నీ లియోన్ స్టార్ స్టర్ చర్మ సౌందర్య ఉత్పత్తుల వినియోగదారులు సైతం ఇలా ఈతకు రెడీ అవ్వాల్సిందేనా? అంటే.. దానిని సన్నీ లియోన్ స్వయంగా సమాధానం ఇచ్చేందుకు రెడీ అయ్యింది. అదం ఆరోగ్యం ఫిట్నెస్ క్లాసులు అంటూ ఇంటర్వ్యూలో చాలా చెప్పింది. మీరు ధరించే దుస్తుల్లో మీరు సుఖంగా ఉంటే అదే మేలైన ఎంపిక అని కూడా క్లాస్ తీస్కుంది. మీరు కచ్చితంగా నమ్మకంగా వయ్యారంగా ప్రదర్శించదగిన ఎంపికలు చేయాలి అని కూడా అంది. సన్నీలియోన్ ఇటీవలే స్ప్లిట్స్ విల్లే టీవీ రియాలిటీ షో కూడా ఇలా షూట్ లో పాల్గొంది. ప్రస్తుతం సన్నీ ఫోటోలు వీడియోలు అంతర్జాలంలో మంటలు పుట్టిస్తున్నాయ్.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com